


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 400 రోజులు, 4000 కిలోమీటర్లు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

రైతుల ముందు నేనుంటా. అరెస్ట్ చేస్తే నన్ను చేయనివ్వండి. ప్రభుత్వం మెడలు వంచి అయినా రైతులకు న్యాయం చేయించే బాధ్యత నాది. రైతులు ఐకమత్యంగా వుంటేనే న్యాయం జరుగుతుంది.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# చంద్రన్న రైతు పోరుబాట

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 12వ తేదీన రైతుపోరుబాటకు శ్రీకారం చుట్టారు. అకాలవర్షాల కారణంగా సర్వం కోల్పోయిన అన్నదాతలకు అండగా నిలబడి ప్రభుత్వంపై పోరాటానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధమయ్యాయి. ఈనెల 12వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో చంద్రబాబు నిర్వహించనున్న పాదయాత్రకు పెద్ద ఎత్తున తరలివెళ్ళేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. రైతులకు సంఘీభావంగా ఈ పాదయాత్రలో పాల్గొనేందుకు అన్నివర్గాల ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు. మండువేసవిలో నిప్పులకొలిమిని తలపించే ఎండ వేడిమిలో చంద్రబాబు పాదయాత్ర తలపెట్టడం ఒకవిధంగా సాహసమే. దేశానికి పట్టెడన్నం పెట్టే రైతన్నలకు న్యాయం జరగాలనే సంకల్పంతో చంద్రబాబు ఈ విధమైన సాహసానికి పూనుకున్నారు. ఆరుగాలం శ్రమించి రక్తాన్ని స్వేదంగా మార్చి కండల్ని కరిగించి పండించిన పంట ప్రకృతి ఆగ్రహానికి గురయింది. మిగిలిన

**రేపు ఇరగవరంలో ప్రారంభం**

**రైతులతో కలసి చంద్రబాబు పాదయాత్ర**

**తణుకులో భారీ బహిరంగ సభ**

**ప్రభుత్వ నిర్లక్ష్యం పట్ల అన్నదాతల ఆగ్రహం**

**చంద్రబాబు పర్యటనతో చైతన్యవంతులైన రైతన్నలు**

కొద్దిపాటి పంట అయినా దక్కించుకుందామన్న రైతన్నలకు నిరాశే ఎదురయింది. రాబందుల్లా కాచుక్కూర్చున్న దళారులు వారిని దోచుకు తింటున్నారు. దీనిని నియంత్రించాల్సిన ప్రభుత్వం, అధికార యంత్రాంగం చేతులెత్తేసింది. ఈ స్థితిలో విపక్షంలో వున్నప్పటికీ ఒక ప్రజా నాయకునిగా చంద్రబాబు నిర్వహించిన గురుతరబాధ్యత అన్నదాతలకు కాసింత సాంత్వన చేకూర్చింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయంగా పరిశీలించి, రైతుల కష్టాల్ను కళ్ళారా చూసిన చంద్రబాబు ప్రభుత్వంపై పోరుబాట పట్టారు. రైతు గొంతుకగా మారి ప్రభుత్వాన్ని Vలో



# రైతులను ఎర్రిపప్పలంటారా?

## నారా లోకేష్ ధ్వజం

**అదే పదం వాడి జగన్‌ను ధాన్యం ఎప్పుడు కొంటావని అడగొచ్చా?**

**ధాన్యం కొనమని అడగడం రైతులు చేసిన తప్పా?**

**వైసిపి మంత్రులు కొవ్వెక్కి మాట్లాడుతున్నారు**

**జగన్ కు చెబుతున్నా... 6 సమస్యలకు జవాబు ఇవ్వండి**

**నందికొట్కూరు సభలో నిప్పులు చెరిగిన యువనేత లోకేష్**



వైసిపి మంత్రులు కొవ్వెక్కి మాట్లాడుతున్నారు. రైతుల్ని ఎర్రిపప్ప నోరు మూసుకో అంటూ తిడుతున్నారు. మంత్రి కారుమూరి నాగేశ్వర్ రావు ఎర్రిపప్పకి కొత్త అర్థం చెప్పారు. ఎర్రిపప్ప అంటే బుజ్జినాన్నా అని అర్థం అంట. అదే పదంవాడి నేను జగన్ ను ధాన్యం ఎప్పుడు కొంటావని అడగొచ్చా? అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. రైతులు చేసిన నేరం ఏంటి? తడిచిన ధాన్యం కొనమని అడగటం తప్పా? గోల్ మాల్ జగన్ ది రైతు వ్యతిరేక ప్రభుత్వమని యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నందికొట్కూరులో బుధవారం సాయంత్రం జరిగిన బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ రైతుల్ని అవమానించిన మంత్రి, గోల్ మాల్ జగన్ రైతులకు క్షమాపణ చెప్పాలి. కనీసం సీఎం మంత్రి వ్యాఖ్యల్ని ఖండించలేదు. రైతులు అంటే కనీస గౌరవం లేని వ్యక్తి గోల్ మాల్ జగన్. అబద్దానికి మానవ రూపం జగన్. ఆయనకి ఒక శాపం ఉంది. నిజం చెబితే ఆయన తల వెయ్యి ముక్కలు అవుతుంది. అందుకే ఆయన IIIలో

# 1200 కిలోమీటర్లు పూర్తిచేసుకున్న యువగళం

**అల్లూరు వద్ద మిడుతూరు ఎత్తిపోతల పథకానికి హామీ ఇస్తూ శిలాఫలకం**

**20వేల ఎకరాలకు సాగునీరు, 60వేలమందికి త్రాగునీరు**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర బుధవారం మరో మజిలీ చేరుకుంది. పాదయాత్ర బుధవారం నాటికి 1200 కిలో మీటర్ల దూరం పూర్తి చేసుకుంది. ప్రతి వంద కిలోమీటర్లకు ఒక హామీ ఇస్తూ శిలాఫలకం వేస్తున్న విషయం తెలిసిందే. ఆ క్రమంలోనే బుధవారం పాదయాత్ర 1200 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మిడుతూరు ఎత్తిపోతల పథకానికి శిలాఫలకం వేశారు. నందికొట్కూరు నియోజకవర్గం అల్లూరు లో 1200 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్నది. ఈ సందర్భం గా నారా లోకేష్మంద్రీనీవా నుంచి మిడుతూరు ఎత్తిపోతల పథకానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా మిడుతూరు, కలమండలపాడు, మాదిగుండం, పారమంచాల చెరువులకు నీరు చేరుతుంది. తద్వారా 22వేల ఎకరాలకు సాగునీరు, మిడుతూరు, జూపాడు బంగ్లా మండలాల్లో 60వేలమంది ప్రజలకు తాగునీరు అందుతుంది.



ఒకప్పుడు గంజాయి దొరకాలంటే యువత ఎంతో కష్టపడేవారు, మన అన్న ప్రభుత్వం వచ్చాక...



## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై జగన్ కట్టు కథలు: పీతల సుజాత

VIలో

## చిత్తు చేసే మత్తు.. వీడితేనే భవిష్యత్తు: ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి

సంపాదకీయం పేజీలో ..



చైతన్యరథం

https://www.telugudesam.org/



అకాల వర్షాల కారణంగా అన్నదాత పూర్తిగా నష్టపోయి విలవిలాడుతుంటే ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం దారుణం. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడంలో చూపించే శ్రద్ధ రైతన్నలను ఆదుకోవడంలో చూపిస్తే బాగుంటుంది.

- భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం: శ్రావణ్ కుమార్



అకాల వర్షాలతో రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దారుణమని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను అధికార యంత్రంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు ఈ నెల 12వ తేదిన గుంటూరు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపడుతున్నట్లు శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా టీడీపీ నేతలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అకాల వర్షం కారణంగా పంటను కోల్పోయి రైతులు లబోదిబోమంటున్నా వ్యవసాయ శాఖ మంత్రి కనీసం స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి కాబట్టి అధికారులు కొన్నిచోట్ల తూతూ మంత్రంగా హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్నారని, రైతులను ఆదుకోవడానికి ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ దివాలాకోరుతనమన్నారు. రైతులను వైసీపీ మంత్రులు ఎర్రిపప్పలుగా వ్యవహరించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శివరామయ్య, దామచర్ల శ్రీనివాసరావు, నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, వేములకొండ శ్రీనివాస్, తలతోటి సురేంద్ర, ఘంటసాల సోమశేఖర్, ధూళిపాళ్ళ ఏసుబాబు, కసుకుర్తి హనుమంతరావు, గడ్డిపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టి.ఎన్.ఎస్.ఎఫ్ ప్రధాన కార్యదర్శిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



వేపాడ మండలం, కొండగంగుపూడి గ్రామానికి చెందిన శృంగవరపుకోట నియోజకవర్గ టి.ఎన్.ఎస్.ఎఫ ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి మోహన్ రాజు హాస్పిటల్ నుండి వచ్చిన తరువాత జామి మండలం, జన్నివలస గ్రామంలో తమ బంధువుల ఇంటిలో విశ్రాంతి తీసుకొంటున్న విషయం తెలుసుకొని శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి భూమిరెడ్డి మోహన్ రాజుని వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఎల్లప్పుడూ మీకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి, ధైర్యం చెప్పారు. ఈ విశాఖ టీడీపీ పార్లమెంటరీ మహిళా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, క్లస్టర్ కోఆర్డినేటర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, టి.ఎన్.ఎస్.ఎఫ సభ్యులు గొర్రుపోటు రోహిణి కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేసిన దొమ్మలపాటి రమేష్




సెల్ఫీ చాలెంజ్ లో భాగంగా చిప్పిలి నీటి పారిశుద్ధ్య కేంద్రాన్ని సందర్శించిన మదనపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి దొమ్మలపాటి రమేష్ తెలుగుదేశం హయాంలో 60 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చిప్పిలి నీటి పారిశుద్ధ్య కేంద్రం ఇప్పుడు నిరుపయోగంగా ఉంచిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని అన్నారు. కనీస సదుపాయాలు కల్పించక శిథిలావస్థకు చేరుకుంటున్న నీటి పారిశుద్ధ్య కేంద్రమని, మంచినీటి పారిశుద్ధ్య కేంద్రం వద్ద పరిశు భ్రత కూడా లోపించటం సిగ్గుచేటన్నారు. ప్రజల దాహార్తికి ఉపయోగపడే ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని కనీసం ప్రజలకు మేలు చేయాలని నవాజ్ భాషకి దొమ్మలపాటి రమేష్ సవాల్ చేస్తూ, ఈ ప్రభుత్వ వైకరి హాస్యాస్పదంగా ఉంది అంటూ ఉన్న వనరులను శిథిలావస్థకు చేరుకునేలా నిర్లక్ష్యం చేస్తూ, పెండింగ్‌లో ఉన్న వాటిని పూర్తి చేయక, కొత్త వనరులకు కనీసం ప్రతిపాదన కూడా తీసుకురాక మదనపల్లి కి ఏం చేశారని మదనపల్లి శాసనసభ్యులు నవాజ్ భాషాని దొమ్మలపాటి రమేష్ ప్రశ్నించారు.

## నష్టపోయిన రైతులకు మద్దతుగా టిడిపి పోరుబాట

అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులకు అష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ పోరు బాట ఉద్యమం చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం లోని ఇరగవరం నుంచి తణుకు వరకు 12 కిలోమీటర్లు రైతులతో కలిసి చంద్రబాబు పాదయాత్ర చేస్తారు. 12వ తేదీ 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పలు గ్రామాల మీదగా ఈ పాదయాత్ర సాగుతోంది. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వకపోవడం, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వంటి విషయాలను నిరసనగా ఈ పోరు బాట కార్యక్రమం జరుగుతుంది.

అంతకుముందు చంద్రబాబు నాయుడు 4,6 తేదీ క్షేత్రస్థాయి పర్యటన ద్వారా పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో పర్యటించారు.




ఈనెల 28న లండన్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా జరుగుతాయి.



ఈ ఫోటో గమనించి చూడండి. కారణజన్ముడు నందమూరి తారకరామారావు కృషితో నాస్తి దుర్భిక్షం అని తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీ తో చరిత్ర సృష్టిస్తే తన విజన్‌తో చంద్రబాబు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టారు. ఈ ఫోటోను బాగా పరిశీలించి చూస్తే ఒక విషయం అర్థమవుతుంది. అందులో ఒక్క పండు కూడా కింద పడటం లేదు. కారణం అవి కలసి ఉండడమే. మన తెలుగుదేశం నాయకులు.కార్యకర్తలు కూడా అన్ని కులాల.మతాల వారిని కలుపుకొని వార్డులు, నియోజకవర్గాలు, జిల్లాలు, రాష్ట్రమంతా ఎవ్వరికి సీట్ కేటాయించినా కలిసి మెలిసి పనిచేయాలి. 2024లో అఖండ మెజారిటీతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని నా కోరిక.



ఫణీంద్ర నాయుడు
విశాఖ పార్లమెంట్ యువత కార్యదర్శి

## శ్రీ సంపత్ వినాయక ఆలయం వార్షికోత్సవంలో పాల్గొన్న కోళ్ల దంపతులు



శృంగవరపుకోట గ్రామంలో బర్మా కాలనీ ఉన్న శ్రీ సంపత్ వినాయక ఆలయ కమిటీ నిర్వహకులు ఆహ్వానం మేరకు శ్రీ సంపత్ వినాయక ఆలయం నాల్గోవ వార్షికోత్సవంలో కోళ్ల దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ద్వారా గోత్రనామాలు, వేద మంత్రాలు నడుమ శ్రీ సంపత్ వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. శ్రీ సంపత్ వినాయక స్వామివారికి ఆలయ కమిటీ నిర్వహకులు, సభ్యులకు కోళ్ల లలిత కుమారి, కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొర్లె కన్నతల్లి, ఎస్.కోట గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, యువత బడిగంటి నాగ రవీంద్ర, బడిగంటి రాజేంద్ర, బుత్తల సన్యాసిరావు, గొర్రుపోటు రోహిణి కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అక్కిరెడ్డి వెంకటరమణ, టీడీపీ కార్యకర్తలు, యువత, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిరెడ్డి అప్పారావు, వాసుకు హైకోర్టు బెయిల్

జగజ్జననీ చిట్‌ఫండ్ కేసులో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఆయన తనయుడు, తెదేపా నేత శ్రీనివాస్ (వాసు)కు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రెండు రోజుల క్రితం వాదనలు ముగియగా తాజాగా బెయిల్ మంజూరు చేస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. జగజ్జననీ చిట్‌ఫండ్ వ్యవహారంలో అప్పారావు, వాసులను ఏపీ సీఐడీ అరెస్ట్ చేసింది. తమకు బెయిల్ మంజూరు చేయాలంటూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. చిట్‌ఫండ్ చట్టం ఈ కేసుకు వర్తించదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. డిపాజిట్‌దారుల ఫిర్యాదు లేకుండానే కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. చందాదారుల సొమ్మును చట్ట విరుద్ధంగా ఇతర అవసరాలకు మళ్లించారని ప్రభుత్వం తరఫున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



రైతులను వైసిపి ప్రభుత్వం మాటలు చెప్పి మోసం చేస్తోంది తప్ప, ధాన్యం ఒక్క గింజ అయిన కొనుగోలు చేసిన దాఖాలాలు కనపడడం లేదు

- కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి

## రైతుల్ని ఆదుకోవాలంటూ ఏలూరు జిల్లా కలక్టరేట్ ముట్టడి నిరసన: గన్ని



ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన.వెంకటేశ్వరరావు, పోలవరం టిడిపి కన్వీనర్ బొరగం శ్రీను, ఏలూరు టిడిపి ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణ, చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ కృష్ణ, టిడిపి నాయకులు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలంటూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏలూరులో జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద నిరసన చేశారు. ఈ సంధర్భంగా గన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది రోజులుగా కురిసిన అకాల వర్షాలకు 4 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. రోజుల తరబడి కురిసిన భారీ వర్షాలతో కోస్తా, రాయలసీమ జిల్లాల్లో పంటలు నీటిలో నాని నష్ట తీవ్రత పెరిగింది. ధాన్యంతో పాటు మిరప, మొక్కజొన్న, జొన్న, పసుపు, శనగ, వేరుశనగ, మామిడి, అరటి, ఇతర ఉద్యాన పంటలు బొప్పాయి, నిమ్మ, దానిమ్మ, బత్తాయి దెబ్బతిని రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారు. వర్షాలతో చేలల్లో నీరు నిలవడంతో ధాన్యాన్ని పొలం నుంచి రోడ్డుపైకి చేర్చేందుకు రైతులు అధికమొత్తం ఖర్చు చేశారు. అనంతరం జిల్లా కలెక్టరుకి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొక్కిరగడ్డ జయరాజు, గుత్తా వెంకటేశ్వరరావు, దాసరి ఆంజనేయులు, దాసరి శాం సుందర్ శేషు, పాలి ప్రసాద్, రెడ్డి సూర్యచంద్రరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు, రైతు సంఘం నాయకులు, రైతులు, వివిధహోదాలు గల తెలుగుదేశం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులను మోసం చేస్తుంది



పిఠాపురం మండలం మాధాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వర్మ పర్యటించి గ్రామంలో కుప్ప కుప్పలుగా గల ధాన్యం రాశులను సందర్శించి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రైతులు నుండి ధాన్యం కొనుగోలు చేస్తునామని పేరుకే ప్రలోబాలు పలుకు తున్నారు. ఇంకొక ప్రక్క తడిచిన, మొలికెత్తిన ధాన్యం కూడా తీసుకుంటునామని జిల్లా కలెక్టర్ చెబుతున్నారు. మాధాపురంలో ఎక్కడ చూసిన ధాన్యం రాసులు కుప్ప కుప్పలుగా పొలాల్లో పోసినవి అడుగడుగునా కనిపిస్తున్నాయి. రైతులను ఈ ప్రభుత్వం మాటలు చెప్పి మోసం చేస్తుంది తప్పితే ధాన్యం ఒక్క గింజ అయిన కొనుగోలు చేసిన దాఖాలాలు కనపడడం లేదు. జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు వచ్చిన కాని అధికారులు మత్తు నిద్రలోనే ఉన్నారు. ధాన్యం తక్షణమే కొనుగోలు చేయకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెట్టి ధర్నా నిర్వహిస్తామని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాగేశ్వర రావు, అనిశెట్టి శ్రీనివాస్ రావు, కరణం రాజా, చక్రం కరణం, నాగభూషణం, రామినీడి సత్తిబాబు, కరణం వీర నాగేశ్వర రావు, రైతులు పాల్గొన్నారు.

## ఏపీకి పరిశ్రమలు బై బై జగన్మోహన్ రెడ్డికి ఏపీ బై బై

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్



రాష్ట్రంలో వైసిపి నాయకుల దందాలు, కమిషన్ల వాటాల కోసం ఒత్తిడితో పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయని, రాజకీయ కక్షసాధింపులతో అమర్‌రాజ బ్యాటరీస్ తెలంగాణలో పెట్టుబడి పెడితే అక్కడి ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించినా వైసీపీ ప్రభుత్వానికి సిగ్గురాకపోవడం బాధాకరమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఏపీకి పరిశ్రమలు తరలివస్తే ఐటీ మంత్రి అమలాపురం అమర్నాథ్ వాటిని దగ్గరుండి తెలంగాణ కు పంపిస్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా తనకున్న ఇమేజ్‌తో చంద్రబాబు రాష్ట్రానికి కియా, యాపిల్ వంటి ప్రముఖ సంస్థలను తీసుకొస్తే వాటిని తరిమేసే పనిలో వైసీపీ ప్రభుత్వం ఉండటం దారుణమన్నారు.

## 12న చంద్రబాబు ఆధ్వర్యంలో రైతు పోరుబాటను కార్యక్రమం

జగన్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం కారణంగా నష్టపోయిన రైతన్నల కోసం 12న ఉదయం 8.00 గంటలకు తణుకు నియోజకవర్గం ఇరగవరం గ్రామం నుంచి తణుకు పట్టణం వై జంక్షన్ వరకు రైతు పోరుబాట పాదయాత్ర కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు, ధాన్యం అమ్మకాల్లో ఇబ్బందులు పడ్డ రైతు సోదరులను, ఇతర రైతులను స్వయంగా కలిసి చంద్రబాబు అధ్వర్యంలో అందరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా టీడీపీ సీనియర్ నాయకులు బెల్లంకొండ సురేష్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి కోరారు.



అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తగిన పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నియోజకవర్గ టీడీపీ శ్రేణులు రైతులు ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, నాయకులుతో కలిసి ప్రత్తిపాడులో వరుపుల రాజా ఇంటి వద్ద నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించారు.



రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు రాజోలులో మండల పార్టీ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమం పెద్ద డ్రామా

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, పాతర్లరమేష్



ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ఒక పెద్ద డ్రామా అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ వ్యాఖ్యానించారు. కార్యక్రమం ప్రారంభించిన తొలి రోజే సాంకేతిక సమస్యలు ఉన్నాయని సిబ్బంది చెప్పడం దారుణమన్నారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో నిర్వహించిన స్పందన టోల్ ఫ్రీ నెంబర్ నే జగనన్నకు చెబుదాం అనే కొత్త స్కీమ్ కు కేటాయించి ప్రజల్ని మోసం చేస్తున్నారని, 1902 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే... సరైన సమాధానం రావడం లేదన్నారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఆపరేటర్లు కనీసం పట్టించుకోవడం లేదని, స్పందనకు కాళ్లు అరిగిన అరిగేలా తిరిగినా ప్రయోజనం శూన్యమనే విషయం ప్రజలకు తెలిసిపోయింది కాబట్టే... ప్రజల్ని మభ్య పెట్టేందకు జగన్ ప్రభుత్వం ఈ డ్రామాకు తెర తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలు, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారి మళ్లింపు, 27 సంక్షేమ పథకాల రద్దు ఎందుకు చేశారో అడగాలని ఫోన్ చేస్తే కనీసం స్పందన లేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహెూదా, అమరావతి, పోలవరం, రైల్వేజోన్, విశాఖఉక్కు మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు, ప్రజావేదిక కూల్చివేత, ప్రశ్నించిన వారిపై దాడులు, దౌర్జన్యాలు, గంజాయి సరఫరా, దోపిడీలు, హత్యలు, మహిళలపై అత్యాచారాలు, సామాజిక ఫింఛన్ల రద్దు, విదేశీ విద్య రద్దు, పెరిగిన విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు, నిత్యావసరాల ధరల పెంపు ఇలా అనేక విధాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకురావాలనే ఉద్దేశంతో ఫోన్ చేస్తే ఫిర్యాదు నెంబరు 1902 ఎప్పటికి కలవలేదని, అర్భాటంగా ప్రారంభించిన ఆ ఫోన్ మూగపోయిందని రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"జగన్‌రెడ్డి.. నీ తమ్ముడు, కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని కాపాడుకోవడంలో నువ్వు పెట్టిన శ్రద్ధ, సమయంలో సగం టైం అయినా రైతుల మీద పెడుతున్నావా? పేకాట శిబిరాలు తెరిచే వైసీపీ నాయకులారా.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిపించండి."

– దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# రైతులను దూషించడం దారుణం



అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు రోధిస్తుంటే, వారిని ఎర్రిపప్పలంటూ వైసీపీ మంత్రులు దూషించడం దారుణమని, కష్టాల్లో ఉన్న రైతుల్ని బూతులు తిట్టి వక్రభాష్యాలతో సమర్థించుకోవటం జగన్మోహన్‌రెడ్డి మంత్రులకే చెల్లిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. 'మా పంట మునిగింది పరిహారం ఇవ్వండి' అంటూ దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో రెడ్డిగూడెం మండల కేంద్రంలో మెయిన్ సెంటర్ నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు తోపుడు బండ్లపై పాడైపోయిన పంటలను వేసుకుని టిడిపి శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'నష్టపరిహారం ఇవ్వాలంటే మామిడి చెట్లు పడిపోవాలా? కొమ్మలు రాలాలా?.. వైయస్సార్ భీమా ఎవరి ఖాతాలో పడ్డాయి రైతు భరోసా కేంద్రాల ముందు బోర్డులు పెడతారా? ' అని ప్రశ్నించారు. రబీ పంటలకు ఎంత ఇన్సూరెన్స్ కట్టారు ఖరీఫ్లో వేసిన పంటలు 50 లక్షల హెక్టార్లు అని చెబుతుంటే 19 హెక్టార్లకు ఇన్సూరెన్స్ కట్టామని చెబుతున్నారని, నాలుగేళ్ల 12 వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి, 16 వేల కోట్ల విపత్తుల నిధి 28 వేల కోట్ల రూపాయలు ఏమయ్యాయని నిలదీశారు. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## 'యువతను మోసగించిన జగన్' : శ్రీరాం తాతయ్య

మోసపూరిత వాగ్దానాలు చేసి, అధికారాన్ని చేపట్టిన తర్వాత జగన్ యువతను పూర్తిగా విస్మరించారని జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆరోపించారు. నందిగామ మండలంలోని రుద్రవరంలో బుధవారం నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ యువత కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేసి ఉద్యోగాల భర్తీ చేస్తానన్న జగన్ ఆ మాటను మరచిపోయారనీ, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొని రావడం చేతకాని సీఎం జగన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు సాంబశివరావు, హైమారావు ,ఉప్పు కొండూరు గురు ప్రసాద్, కొండ్రగంటి వెంకటేశ్వరరావు, చల్లా తులశారావు, వేజెండ్ల వెంకటేశ్వరరావు, మన్నేపల్లి వినయ్, పల్లె పోగు ప్రభుదాస్, తాళ్లూరి చిన్న నరసింహారావు, మండవ శ్రీనివాసరావు, తోట నాగమల్లేశ్వరరావు, జిల్లేపల్లి పాపారావు, ముప్పా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా జగన్‌రెడ్డి'



'రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందా.. అసలు ప్రభుత్వం ఉందా జగన్‌మోహన్‌రెడ్డి' అని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు ఎద్దేవా చేశారు. నకరికల్లు మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం రైతులతో నిరసన ప్రదర్శన చేసి, స్థానిక తహసీల్దార్‌కు పలు డిమాండ్లతో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వైసిపి పాలనలో ఒక్కరైతుకి ఒక్కటార్పాలిన్ గాని, ఒక చిన్న పవర్ స్ప్రేయర్ గాని ఇచ్చిన దాఖలా లేవన్నారు. అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నష్టపరిహారం చెల్లించాలని టిడిపి నిరసన



అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ డిడిపి పిలుపు మేరకు యడ్లపాడు మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు బుధవారం యడ్లపాడు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన ప్రదర్శన చేసిన అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతాంగం కోలుకోలేని విధంగా దెబ్బతిందన్నారు. ఆదుకోవాల్సిన అధికార పార్టీ ఇప్పటివరకు కనీసం పంట నష్టం అంచనాలు కూడా తయారు చేయకపోవడం జగన్ రెడ్డి ప్రభుత్వానికి రైతులపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు మద్దుకూరి వీరారెడ్డి, యడ్లపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు పోపూరి రామారావు, నరసరావుపేట పార్లమెంట్ కార్యదర్శి పోపూరి వెంకయ్య, ఎడ్లపాడు మండల ప్రధాన కార్యదర్శి పుల్లగూర సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## పెట్రో బాదుడుపై సెల్ఫీచాలెంజ్

రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా, నిత్యవసర వస్తువులు, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటూతున్నాయని. సామాన్యుని జీవనాన్ని చిన్నాభిన్నం చేస్తున్నాయంటూ బుధవారం పెట్రోల్ ధర చూపుతూ నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ప్రభుత్వానికి సెల్ఫీ చాలెంజ్ విసిరారు.

## రైతన్నను ఆదుకోవాలని వినతి



ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు పంటనష్ట పరిహారాన్ని ఇవ్వాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం పెదకూరపాడు నియోజకవర్గంలో పెదకూరపాడు మండల కార్యాలయంలో ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## టిడిపి నేతకు పరామర్శ

ఆరుగొలను నుంచి తిప్పనగుంట వెళ్లే రహదారి ప్రక్కన ఆముదాల శ్రీనివాసరావుకు చెందిన ఎరువుల దుకాణాన్ని వైఎస్ఆర్సిపి కక్ష సాధింపు చర్యలో భాగంగా, అక్రమ నిర్మాణం పేరుతో రెవెన్యూ అధికారులు మంగళవారం రాత్రి కూల్చివేశారు. దీంతో ఆరుగొలనులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు బుధవారం అక్కడికి చేరుకొని శ్రీనివాసరావును పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న సైకో పాలన, దుర్మార్గపు పరిణామాలను అంతం చేయడానికే యువగళం పాదయాత్ర

- ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి

# యువగాళం పాదయాత్రతో అధికార పార్టీ గుండెల్లో రైళ్లు: ప్రత్తిపాటి



అంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు నడవాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ నేతృత్వంలో మాత్రమే అభివృద్ధి చెందుతుంది. యువగాళం పాదయాత్రలో మాజీ మంత్రి, ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడుతూ లోకేష్ నేడు యువతకు ఆదర్శంగా, మార్గదర్శకుడిగా ముందుకు సాగుతూ, రాష్ట్రంలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న జగన్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన, దుర్మార్గపు పరిణామాలను అంతం చేయాలని యువగళం పాదయాత్ర ప్రారంభించారు. యువగళం పాదయాత్ర ముందుకు సాగే కొంది అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని , నవ్యాంధ్రప్రదేశ్ ఐటీ మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగ అవకాశాలు ఇలా అనేక విధాలుగా ఐటీ మంత్రిగా దేశంలోనే గొప్ప మన్నలు పొందిన యువ నాయకుడు నారా లోకేష్, పుల్లారావు ఇన్చార్జిగా ఉన్న తూర్పుగోదావరి ,పశ్చిమగోదావరి జిల్లాలలోని పరిణామాలను వివరించగా లోకేష్ ప్రత్తిపాటి పార్టీకి చేస్తున్న కృషి భేష్ అని వర్ణించారు. నాడు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షునిగా ఉన్న సమయంలో అధికంగా సీట్లు గెలిచామని నేడు ఉమ్మడి గుంటూరు జిల్లాలలోనే పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చేరెడ్డిని టీడీపీలోకి అహ్వానం పలికిన సోమిరెడ్డి



మనుబోలుకు చెందిన సీనియర్ నేత చేరెడ్డి కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టీడీపీలోకి ఆత్మీయ ఆహ్వానం పలికిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే చేరెడ్డి చేరికతో పాటు ఇప్పటికే కష్టపడి పనిచేస్తున్న నాయకులతో వచ్చే ఎన్నికల్లో మనుబోలులో భారీ మెజార్టీ సాధించబోతున్నాం సోమిరెడ్డి తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి అఘాయిత్యాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని. తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్న బీసీలపై అయన కక్షకట్టారు. వెంకటాచలం వడ్డిపాళెంకు చెందిన యనమల రాజేంద్ర తన అనుచరులతో టీడీపీలో చేరాడని కక్షకట్టి అక్రమ కేసులతో జైలులో పెట్టారు. ఇప్పటికీ రాజేంద్రతో పాటు ఆయన స్నేహితులు జైలులోనే ఉన్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని బతికించుకోవాలంటే టీడీపీ ప్రభుత్వం. చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారు.

# పంచాయతీల నిధులను వేంటనే విడుదల చేయాలంటూ డిమాండ్: వైవీబీ



ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్‌ల సమావేశంలో ముఖ్య అతిథులుగా వైవీబి.రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల, గ్రామ పంచాయతీల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశత్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రసంగించారు. ఈ సమావేశంలో వైవీబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం ద్వారా 2022 - 23 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన రూ. 2,020 కోట్లు వచ్చినాయా? వస్తే ఆ నిధులు ఏమయ్యాయి? లేదా గతంలో 8660 కోట్లు దొంగిలించి వేసినట్లే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను కూడా దొంగిలించి వేసిందా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని వై.వి.బి.రాజేంద్రప్రసాద్ సూటిగా ప్రశ్నించారు.

లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మా సర్పంచులను పూర్తిగా నిధులు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేసిందని, మా నిధులు మా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేయకుంటే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం యొక్క డిమాండ్లు : సర్పంచుల నిధులు ,విధులు, అధికారాల సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం 14 ,15వ ఆర్థిక సంఘం ద్వారా 12918 గ్రామాల సర్పంచులకు పంపిన రూ.,8660 కోట్ల రూపాయలు తిరిగి సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాల్లో జమ చెయ్యాలని, గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను సర్పంచుల అధ్వర్యంలోకి తీసుకురావాలని, సర్పంచులకు , ఎంపీటీసీలకు రూ:15 వేలు - అలాగే ఎంపీపీ లకు, జడ్పిటిసి లకు రూ.,30000 వేలు వేతనం ఇవ్వాలని ఆరోపించారు. ఉపాధి హామీ నిధులు కూడా గతంలో మాదిరే సర్పంచులకు ఇవ్వాలన్నారు. గత మూడు న్నర సంవత్సరములుగా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన గ్రామపంచాయతీల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు నందమూరి శివకుమార్ (సర్పంచ్ సూళ్లూరిపేట) రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి డికె శ్రీనివాసన్, సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు కడవకొల్లు మునేష్, రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ సెక్రెటరీ గోపిరెడ్డి పావని, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి వానపల్లి ముత్యాలరావు, ఉమ్మడి నెల్లూరు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున సర్పంచులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జగనన్నకి చెబుదాం కార్యక్రమం పెద్ద హాంబక్

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ -



జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం పెద్ద హాంబక్ అని, జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన ఈ కొత్త స్కీమ్‌కి టోల్ ఫ్రీ నెంబర్‌గా 1902 బదులు 6093 అని పెడితే బాగుంటుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఎద్దేవా చేశారు. 1902కి తాము మొదటి రోజు నుంచి డయల్ చేస్తుంటే కనీసం స్పందన లేదన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1100 నెంబర్ ద్వారా నేరుగా ప్రజల సమస్యలు అధికారులు తెలుసుకొని ఆ సమస్యల్ని రికార్డ్ చేసి, ఎక్కడికక్కడ ఆ సమస్యను పరిష్కరించేవారిని అన్నారు. కానీ ప్రజల సమస్యలు పట్టించుకోని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాత స్పందన ట్రోల్‌ఫ్రీ నెంబర్ (1902)కే పేరుమార్చి జగనన్నకు చెబుదాం అంటూ కొత్తగా ప్రవేశపెట్టడం వింతగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చడం, మూడు రాజధానుల పేరుతో అమరావతిని చంపేయడం, పోలవరాన్ని ప్రశ్నార్థకం చేయడం, ప్రత్యేకహెూదాను అటకెక్కించడం, రైల్వే జోన్ ఊసే ఎత్తకపోవడం, వెనకబడిన జిల్లాలకు నిధులు రాకపోయినా ఉలుకూ పలుకూ లేకపోవడం ఇలా అనేక సమస్యలకు కారణమైన జగన్‌రెడ్డికి ప్రజలు ఏం చెప్పుకోవాలని సప్తగిరి ప్రసాద్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తెలుగుదేశం పార్టీ జీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, పూతలపట్టు నియోజకవర్గం జీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు నారా లోకేష్ సాయం టిఫిన్ బండి, ఇస్త్ర బండి అందజేత



మంగళగిరి పట్టణం 24 వార్డుకు చెందిన ఆకురాతి శ్రీనివాసరావు అద్దె టిఫిన్ బండిపై చిరు వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. సొంత బండి లేని తనకు టిఫిన్ బండిని అందజేయవలసిందిగా నారా లోకేష్‌కి అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. 17 వార్డుకు చెందిన తోరట సూర్య ప్రకాశరావు ఇస్త్రీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సొంతగా ఇస్త్రీ బండిని అందజేయవలసిందిగా యువనేత లోకేష్ కు అర్జీ ఇచ్చారు. ఆకురాతి శ్రీనివాసరావు, తోరట సూర్య ప్రకాశరావులు పెట్టుకున్న అర్జీలను పరిశీలించిన లోకేష్ టీమ్ సభ్యులు టిఫిన్ బండిని, ఇస్త్రీ బండిని ప్రస్తుతం వీరిరువురు ఉంటున్న టిడ్కో గృహ సముదాయం వద్ద టీడీపీ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజా, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వాకా మాధవరావు, బిట్ర దుర్గారావు, వంగర సదాశివరావు, దివి వెంకటేశ్వరరావు, బుదాటి శ్రీనివాసరావు, బలభద్ర రమేష్, సింహాద్రి రామారావు, నల్లమల చక్రవర్తి, బొడ్డు వెంకటేశ్వర్లు, గుంటగ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

అకాల వర్షలతో నష్టపోయిన రైతులపై వైసిపి ప్రభుత్వం దుర్మార్గపు పాలన వహిస్తోంది. అన్నదాతలను ఆదుకోవాలనే కనీస బాధ్యత ఈ ప్రభుత్వానికి లేకపోవడం దారుణం.

- పరిటాల సునీత, మాజీ మంత్రి



## అమరావతి తోనే రాష్ట్రాభివృద్ధి: మన్నూర్ అక్బర్



అమరావతి రైతులకు చట్టపరంగా ఇవ్వాల్సిన హక్కులు ప్రభుత్వం ఇవ్వాలి లేదంటే ప్రభుత్వం ఇంకా ప్రజల్లో అబాసూపాళ్ళు అవుతుందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలనుండి అమరావతిని అంతం చేయాలని ప్రభుత్వం, ఎమ్మెల్యేలు చూస్తుంటే సర్వోన్నత న్యాయస్థానలు కాపాడుతూ వస్తున్నాయని తెలిపారు.అమరావతిని వ్యతిరేకించిన ఎమ్మెల్యేలు భవిష్యత్తులో అసెంబ్లీకీ వెళ్ళలేరని స్పష్టం చేశారు. ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో 10వేల కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేశారని అమరావతి రాజధాని రైతులు చాలా పోరాడుతున్నారని వారికి టీడీపీ ప్రభుత్వంతో నే న్యాయం జరుగుతుందిఅని తెలిపారు. బొత్స సత్యనారాయణ ఏమీ మాట్లాడుతున్నారో అతనికి అర్థం కావటం లేదని సంబంధం లేని మాటలు మాట్లాడుతూ కాలక్షేపం చేస్తున్నారని తెలిపారు. సంపద లేని ఆంధ్రప్రదేశ్ కు టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అమరావతి బ్రహ్మపదార్థమే నని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ పి. సుధాకర్ యాదవ్, టీడీపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి జి. నజీర్, రాష్ట్ర ట్రెజరర్ ఆర్. హుస్సేన్, బిసి. సెల్ కార్యదర్శి ఎస్ దస్తగిరి, నాయకులు జి. ఖాదర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం టిడిపి, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో



పెనుకొండ నగర పంచాయతీ తిమ్మాపురం, ఇస్లాపురం, వెంకటరెడ్డి పల్లి గ్రామాలకు నీళ్లు రాకపోవడంతో ఇస్లాపురం క్రాస్ వద్ద టీడీపీ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ బిందెలతో, ప్రజలు రాస్తారోకో నిర్వహించారు. మూడు గ్రామాలలో నీళ్లు అరకొరగా వస్తున్నాయి ప్రతిరోజు నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోవడంతో రాస్తారోకో నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమం తెలుసుకున్న ఎస్సై రమేష్ బాబు ఆందోళన చేయడంతో, ప్రజలకు నీటి సమస్య పరిష్కారం చేసేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని ప్రజలు తెలిపారు. అనంతరం నగర పంచాయతీ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ రేపటిలోగా నీటి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రమేష్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు రియాజ్ భాషా 1,3 వార్డు కౌన్సిలర్ లు గీతా హనుమంతు, గిరి, సిఐటియు నాయకులు మహబూబ్ బాషా, వజ్రం నాగప్ప, హమాలీ భాష, హనుమంతు, సత్యం ,శ్రీరాములు, హరి, నాగరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు జగన్ ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం దారుణం



అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ పుట్లూరు మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. టిడిపి జిలాకార్య నిర్వాహక కార్యదర్శి గరికపాటి సుదర్శన్ నాయుడు మాట్లాడుతూ అకాల వర్షాలకు దానిమ్మ, అరటి, మొక్కజొన్న, తదితర పంటల రైతులను ఆదుకోవాలి. నార్పల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్ రైతులకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం దారుణమన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయ్ కుమార్ నాయుడు, శివశంకర్ రెడ్డి రవిచంద్ర నాయుడు,కిష్టయ్య రామాంజినేయులు,తీర్థమయ్య, ఆదినారాయణ రెడ్డి, చంద్ర, వెంకట నాయుడు, శ్రీనివాసులు రెడ్డి, పెద్దిరాజు, కుల్లాయప్పా, చంద్ర, వెంకటరెడ్డి, డీసీ ఓబుల నాయుడు,రవి, భక్తవత్సల ,ఆంజనేయులు,సురేంద్ర, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## రాంభూపాల్ రెడ్డిపై చర్చకు ఎప్పుడైనా ఎక్కడైనా మేము సిద్ధం



పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పై చర్చకు ఎప్పుడైనా ఎక్కడైనా మేము మా భాధితులు సిద్ధం ఎమ్మెల్యే ఇష్టదైవమైన యాగంటి సన్నిధిలోనైన చర్చకు సిద్ధం అని మీడియా సమావేశం నిర్వహించిన గౌరుదంపతులు మీడియా ముందు ఎమ్మెల్యే భాదితులను ప్రవేశపెట్టిన గౌరుదంపతులు గతరెండు రోజులగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పై నారాలోకేష్ యువగళం పాదయాత్రలో చెప్పిన విషయాలు అన్ని ఫేక్ అని చెప్పిన తరుణంలో నేడు గౌరుదంపతుల భాధితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. అందులో ముఖ్యంగా కర్నూలు జిల్లా కల్లూరు మండలం పాణ్యం నియోజకవర్గ పరిధిలోని సర్వే నెంబర్ 594లో సూమారు 10ఎకరాల 64 సెంట్ల స్థలంలో కేవలం మూడు ఎకరాల మాత్రమే మసీదుకు చెందినట్లు మీగిత స్థలం అంతా ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేసి ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారు అని మీడియా ముందు ముస్లిం సోదరులు వాపోయారు. అలాగే ఓర్వకల్లో మండలం మీదివేముల గ్రామంలో డిఆర్ డివో పరిశ్రమకు సంబంధించిన సూమారు ఇరవై ఎకరాల పొలం ల్యాండ్ అక్విషేన్ చేయడంతో అక్కడ ఉన్న సూమారు ఇరవై మంది రైతులకు ప్రభుత్వం నుండి వచ్చిన పరిహారం ఇవ్వడానికి భాధితులు నుండి ఎకరాకు పదహారువేల రూపాయలు స్థానిక సర్పంచ్ భర్త ప్రభాకర్ రెడ్డి తీసుకుని రైతులుకు పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారని మీడియా ముందు భాధితులు వాపోయారు. మేము కానీ మాదగ్గర ఉన్న ఏ ఒక్క అనుచరుడు కూడా కబ్జా చేసిన మీ ఇష్టమైన దైవం అయినా యాగంటీశ్వరునీ సన్నిదిలో మేము మా సన్నిహితులు, అనుచరులు చర్చకు సిద్ధం అని గౌరుదంపతులు మీడియా ముందు తెలిపారు ఈకార్యక్రమంలో భాధితులు, నాయకులు పాల్గొన్నారు.

## కమ్మపాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు టౌన్ కమ్మ పాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 62 కుటుంబాల ఇంటికి వెళ్లి వారి సమస్యల విచారించగా నీటి కొరత డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ కొరత, స్టోర్ బియ్యం సరిగా అందకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. ఈ 62కుటుంబాల తరపున 80 మిస్డ్ కాల్ 9261292612 వచ్చాయన్నారు. ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే రాబోయే 2024 ఎన్నికలలో చంద్రబాబు గెలవాలి అదేవిధంగా మన పుట్టపర్తి నియోజకవర్గం లో డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవాలని కోరారు.

## వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించారు



జమ్మలమడుగులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరు 11-వ వార్డు నేతాజీ నగర్ లో టిడిపి ఇన్చార్జి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వైసిపి ప్రభుత్వం 40 నెలలు పూర్తవుతున్న ఎలక్షన్ల ముందు స్టీల్ ప్లాంటు పూర్తి చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని విస్మరించారన్నారు. విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు, ఇంటి పన్ను, చెత్త పన్ను పెంచిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.

## పోలీసులు అడ్డం పెటుకొని వైసిపి తప్పుడు కేసులు



గంగాధర నెల్లూరు నియోజకవర్గం, పాలసముద్రం మండలం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాలసముద్రం పంచాయతీ నిశింకాపురం గ్రామంలో పాలసముద్రం మండల కోశాధికారి జె.విజయ్ కుమార్ , నియోజకవర్గ వాణిజ్య విభాగ కార్యదర్శి బి.రవి నాయుడు, గ్రామంలో ఉన్న సమస్యల మీద మన ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిని ప్రశ్నించినందుకు తప్పుడు కేసులు పెట్టిన ఈ నిరంకుశ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని చేస్తున్న అరాచకాలను, అన్యాయాలను అడ్డుకోవాలని పాలసముద్రం మండల పోలీస్ ఎస్ఐకి నియోజకవర్గంలోని ఆరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, సమక్షంలో పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఎస్ఐకి వినతి పత్రం సమర్పించారు.

# 1200 కి.మీ మైలురాయికి చేరిన యువగళం

◆ మిడుతూరు ఎత్తిపోతల పథకానికి లోకేష్ శిలాఫలకం

◆ నందికొట్కూరు నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం

జనగళమే యువగళమై మహోజ్వలంగా సాగుతున్న యువనేత లోకేష్ పాదయాత్ర ఈరోజు నందికొట్కూరు నియోజకవర్గం అల్లూరులో 1200 కి.మీ మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా హంద్రీనీవా నుంచి మిడుతూరు ఎత్తిపోతల పథకానికి యువనేత లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా మిడుతూరు, కలమండలపాడు, మాదిగుండం, పారమంచాల చెరువులకు నీరు చేరుతుంది. తద్వారా 22వేల ఎకరాలకు సాగునీరు, మిడుతూరు, జూపాడుబంగ్లా మండలాల్లో 60వేలమంది ప్రజలకు తాగునీరు అందుతుంది. 95వరోజు యువగళం పాదయాత్ర నందికొట్కూరు నియోజకవర్గంలో హోరెత్తింది. దారిపొడవునా జనం యువనేతకు ఎదురేగి









స్వాగతం పలికారు. వివిధ గ్రామాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేతకు విన్నవించారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం మీ అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని చెప్పి, ముందుకు సాగారు. గార్గేయపురం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్రకు అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. బ్రాహ్మణకొట్కూరు, కోళ్ల బావాపురం, వడ్డెమూరు, కోనేటమ్మపల్లి, అల్లూరు మీదుగా యువనేత లోకేష్ నందికొట్కూరుకు చేరుకున్నారు. పాదయాత్ర దారిలో ఎస్సీలు, ఎస్టీలు, బోయలు, గౌడలు, సర్పంచ్ లు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. నందికొట్కూరు ఎస్ఎస్ ఫంక్షన్ హాలు వద్ద నిర్వహించిన బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. 95వరోజు యువనేత లోకేష్ 17.9 కి.మీ. దూరం నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయత్ర 1206.9 కిలోమీటర్లు పూర్తయింది.

యువనేత లోకేష్ ఎదుట వ్యక్తమైన సమస్యలు:

**ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు!**

-ఎం.సోమన్న, రైతు, లక్ష్మాపురం.

మేము బుడగ జంగాలం. మాకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోంది. 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ అన్యాయంగా మమ్మల్ని ఎస్సీ జాబితా నుంచి తీసేశారు. నా బిడ్డకు టెన్త్ క్లాస్ పూర్తయింది. ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో ఇంటర్ కు హాస్టల్ లో సీటురాలేదు. దాంతో ఇంటివద్దే ఉండి కూలీపనులు చేస్తోంది. జెసి శర్మ కమిషన్ మమ్మల్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని చెప్పినా ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయండి.

**రూ.50వేలు కడితే సర్టిఫికెట్లు ఇస్తామంటున్నారు!**

-బలరాం, నిరుద్యోగి, లక్ష్మాపురం.

నాకు ఎంపిఇడి పూర్తయి 3ఏళ్లయింది. జంబో డిఎస్సీ వస్తుందని చెప్పి లక్షరూపాయలకుపైగా ఖర్చుచేసి





కోచింగ్ తీసుకున్నాను. ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంట్ ఇవ్వకపోవడంతో నా సర్టిఫికెట్లు ఇంకా ఎస్ కె యూనివర్సిటీలోనే ఉన్నాయి. ఏదైనా ఇంటర్వ్యూ వెళ్లాల్సివచ్చినపుడు సర్టిఫికెట్లు అడిగితే రూ.50వేలు కట్టి తీసుకెళ్లమంటున్నారు. ఇక చేసేదిలేక ఇంటివద్దే ఉండి వ్యవసాయం చేసుకుంటున్నా. మా నాన్నకు పక్షవాతం రావడంతో ఇంటి బాధ్యత నేనే చూసుకుంటున్నా. గత ఏడాది 3ఎకరాల్లో టమోటా పంట వేస్తే లక్షన్నర ఖర్చుకాగా, వర్షాలకు పంట దెబ్బతింది. నష్టపరిహారంగా కేవలం రూ.900 ఇచ్చారు. రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి మాదిరిగా తయారైంది.

**మెగా సీడ్ పార్కు వెళ్లిపోయింది!**

-మహమ్మద్ రఫీ, ఐటి ప్రొఫెషనల్, నందికొట్కూరు.

నేను హైదరాబాద్ లో ఫ్రీలాన్సింగ్ ఐటి ప్రొఫెషనల్ గా పనిచేస్తున్నాను. గత ప్రభుత్వంలో మా ప్రాంతానికి సమీపంలోని తంగడంచ వద్ద గత ప్రభుత్వం మెగా సీడ్ పార్కు ఏర్పాటుచేయాలని నిర్ణయిస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక ఆ పనులు నిలిపేసింది. మా ప్రాంతంలో ఏర్పాటుచేయాలని భావించిన ట్రిపుల్ ఐటిని కూడా తరలించేశారు. నందికొట్కూరు నంద్యాలలో కలపడం వల్ల మా ప్రాంత అభివృద్ధి ఆగిపోయింది. నందికొట్కూరు నుంచి కర్నూలుకు 25 కి.మీ. దూరం ఉండగా, నంద్యాల 45 కి.మీ. దూరంలో ఉంది. నందికొట్కూరును కర్నూలులో కలిపితే బాగుంటుంది. మైనారిటీలకు విద్యాసంస్థల్లో 4శాతం రిజర్వేషన్ అమలుచేయడం లేదు. న్యాయపరమైన చిక్కులు తొలగించి, గెజిట్ విడుదలచేస్తేనే మాకు న్యాయం జరుగుతుంది. విజనరీ లీడర్ చంద్రబాబు సిఎం అయితేనే మళ్లీ మా ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.



చైతన్యరథం

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం

నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నందికొట్కూరు నియోజకవర్గం కోనేటమ్మపల్లి క్రాస్ వద్ద మండలంలోని సర్పంచులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన హంద్రీనీవా సుజల స్రవంతి పనులు వైసిపి ప్రభుత్వం వచ్చాక నిలిపివేసింది. హంద్రీనీవా నది కాలువల పనులు పూర్తయితే మా ప్రాంతంలో 80శాతం భూములు సాగులోకి వస్తాయి. సర్పంచులు గ్రామాల్లో చేసిన పనుల బిల్లులను ప్రభుత్వం దీర్ఘకాలంగా పెండింగ్ లో పెట్టింది. ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్లకు వైసీపీ ప్రభుత్వం పాడుబెడుతోంది. గ్రామాల్లో నెల రోజులుగా మంచినీరు రావడం లేదన్నా పట్టించుకునేవారు లేరు. మా గ్రామాలకు ఇరువైపుల కెసి కెనాల్, కృష్ణానది బ్యాక్ వాటర్ ఉన్నాయి. వీటిపై



ఆధారపడిన మత్స్యకారులకోసం కోల్డ్ స్టోరేజీలు నిర్మించాలి. హంద్రీనీవా నుండి మా గ్రామంలోని దామగట్ల చెరువుకు నీరు పంపాలి. మా చుట్టుప్రక్కల గ్రామాల నుండి హైదరాబాద్ కు, ప్రముఖ పుణ్యక్షేత్రం అలంపూర్ కు వెళ్లేందుకు కోనేటమ్మపల్లె నుండి అలంపూర్ బ్రిడ్జి వరకు 4కి.మీ. రోడ్డు నిర్మించాలి. నందికొట్కూరు రోడ్డు నుండి వడ్డెమాను గ్రామానికి పొలాల మధ్యలో రోడ్డు వేస్తే మా వడ్డెమాను గ్రామానికి 5కి.మీ. దూరం తగ్గుతుంది అనివారు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి వినతులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసిపి ప్రభుత్వం పంచాయతీలు, సర్పంచులకు శాపంగా మారింది. గ్రామ పంచాయతీలను విధులు, నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారు. పంచాయతీలకు చెందిన రూ.8,600కోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సర్పంచులకు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రకాశంజిల్లాలో వైసిపికి చెందిన ధనలక్ష్మి అనే సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక హంద్రీనీవా సుజల స్రవంతి పథకం పనులను పూర్తిచేస్తాం. వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి, ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్లను పునరుద్ధరిస్తాం.నందికొట్కూరు రోడ్డు నుండి వడ్డెమాను గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడతామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా వాల్మీకులకు న్యాయం

నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చాక సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా వాల్మీకులకు న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నందికొట్కూరు నియోజకవర్గం వడ్డెమాను గ్రామంలో వాల్మీకి సామాజిక వర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. టిడిపి హయాంలో వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు.ఆ బిల్లు నేటికీ ఆమోదం పొందలేదు. వాల్మీకీలకు కుల వృత్తి లేదు. మమ్మల్ని ఎస్టీల్లో చేర్చి న్యాయం చేయాలి. టిడిపి ప్రభుత్వం వచ్చాక వాల్మీకి కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వాల్మీకిల అభివృద్ధి కి టీడీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. గత తీర్మానాన్ని ఆమోదించాలని వత్తిడితేకుండా, ఏపీలో కేవలం 4జిల్లాలకు చెందిన వాల్మీకీలనే ఎస్టీ జాబితాలో చేర్చాలని వైసిపి ప్రభుత్వం తప్పుడు తీర్మానాన్ని ఆమోదించింది. వాల్మీకి కార్పొరేషన్ కు నిధులు కేటాయించి ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ముస్లిం మైనారిటీ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

నారా లోకేష్ హామీ

టీడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అమలుచేసిన పథకాలన్నీ పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నందికొట్కూరు నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీలు కలిసి వారి సమస్యలపై విన్నవించారు. మైనారిటీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి. గత ప్రభుత్వంలో అమలు చేసిన దుల్హన్ పథకాన్ని పునరుద్ధరించాలి. పేద ముస్లింలు ఉన్నత విద్యను అభ్యసించ లేకపోతున్నారు. వారికి ఆర్థిక చేయూతనివ్వాలి. మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన నిధులను వైసీపీ ప్రభుత్వం స్వాహా చేస్తోంది. గత ప్రభుత్వం ఇచ్చిన రోషిణి, దుకాన్-మకాన్ పథకాలు నేడు రావడం లేదు. జగన్ అధికారంలోకి వచ్చాక మైనారిటీలపై వేధింపులు అధికమయ్యాయి. ముస్లింలకు కేజీ టు పీజీ వరకు మైనారిటీ విద్యార్థులకు ఉచితవిద్యనందిందాలి. పూర్తిగా ప్రభుత్వ ఖర్చుతో హజ్ యాత్రకు పంపించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మైనారిటీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలి అనివారు విజ్ఞప్తి చేశారు. వారి వినతులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏ వర్గమూ ప్రశాంత జీవనం గడిపే పరిస్థితులు లేవు. తాలిబాన్ తరహా పాలన కొనసాగిస్తూ మైనారిటీలకు నరకం చూపిస్తున్నారు. తాజాగా మదనపల్లిలో మైనారిటీ యువకుడు అక్రమ్ ను పులివెందుల బ్యాచ్ అన్యాయంగా పొట్టనబెట్టుకుంది. వైసీపీ నాయకులు వేధింపులు తాళలేక అబ్దుల్ సలాం కుటుంబం, మిస్బ ఆత్మహత్య చేసుకున్నారు. మసీదు ఆస్తుల రక్షణ కోసం పోరాడిన ఇబ్రహీంను నర్సరావుపేటలో దారుణంగా నరికిచంపారు. మైనారిటీల సబ్ ప్లాన్ నిధులు రూ.5,400 కోట్ల దారిమళ్లించి ముస్లింలకు అన్యాయం చేశారు. పూర్తి ప్రభుత్వ ఖర్చులపై పేద ముస్లింలను హజ్ యాత్రకు పంపే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

## తప్పుడు కేసులను ఉపసంహరిస్తాం

నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే దళితులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించడమేగాక, ఎస్సీలపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో సందర్భంగా బుధవారం నందికొట్కూరు నియోజకవర్గం బ్రాహ్మణకొట్కూరులో నియోజకవర్గంలో దళితులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీలకు చెందాల్సిన సబ్ ప్లాన్ నిధులను వైసిపి ప్రభుత్వం నవరత్నాలకు దారిమళ్లించి తీరని ద్రోహం చేస్తోంది. వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన 27సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి. గతంలో అమలుచేసిన అంబేద్కర్ స్టడీసర్కిల్, విదేశీవిద్య, ఎన్ఎస్ఎఫ్ డిసి వంటి పథకాలను మీరు అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టాలి. గతంలో ఇంటర్, డిగ్రీ చదివిన ఎస్సీ విద్యార్థుల స్వయం ఉపాధికి ఇన్నోవాలు, ట్రాక్టర్లు అందించారు. టిడిపి వచ్చాక మళ్లీ సబ్సిడీపై వాహనాలను అందించాలి. కెజి నుంచి పిజి వరకు ఎస్సీ నిరుపేదలకు ఉచిత విద్య అందించడంతోపాటు విదేశీవిద్య అందించేలా చర్యలు తీసుకోవాలి. అని విజ్ఞప్తి చేశారు. సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ఎస్సీలకు చెందాల్సిన రూ.28,147 కోట్లు దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దుచేయడమేగాక, అదేమని ప్రశ్నించిన దళితులపై దాడులకు పాల్పడుతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ ప్రభుత్వం రద్దుచేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. పేద ఎస్సీ విద్యార్థులకోసం స్టడీసర్కిల్స్, అంబేద్కర్ విదేశీవిద్య పథకాలను అమలుచేస్తాం. దళితులకు తీరని అన్యాయం చేసిన జగన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో బుద్ధిచెప్పండి అని కోరారు.

## ఎస్టీలకు భూములు అందజేస్తాం

నారా లోకేష్ వెల్లడి



టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్టీలకు భూములను అందజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నందికొట్కూరు నియోజకవర్గం కోళ్లబావాపురం ఎస్టీ సామాజిక వర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో 150 ఎస్టీ కుటుంబాలు జీవిస్తున్నాం. మా గ్రామంలో ఎస్టీ యువకులు ఉద్యోగాల్లేక ఖాళీగా ఉన్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలి. మేం వ్యవసాయం చేసు కోవడానికి భూములు కేటాయిం చాలి. ఇళ్లు లేనివారి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. అర్హులైన ఎస్టీలకు పింఛన్లు మంజూరు చేయాలి అనివ్ ఆరు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక రూ.5,355 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు. ఎస్టీల స్వయం ఉపాధికి గత ప్రభుత్వం అమలుచేసిన పథకాలను నిర్వీర్యం చేశారు. ఇళ్లులేని వారికి పక్కా ఇళ్లు, పెన్షన్లు అందజేస్తాం. ఎస్టీ కార్పొరేషన్ ను బలోపేత చేసి స్వయం ఉపాధి రుణాలను అందజేస్తామని హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# రైతులను ఎర్రిపప్పలంటారా?

( III వ పేజ తరువాయి)

## మైనారిటీలను కూడా మోసగించాడు



మైనారిటీలను మోసం చేసాడు గోల్ మాల్ జగన్. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు అని లోకేష్ విమర్శించారు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. గోల్ మాల్ జగన్ సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లి బేగంబీ కి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. ఇప్పటికీ ఆ తల్లికి న్యాయం జరగలేదు. తాజాగా మదనపల్లిలో అక్రమ్ అనే ముస్లిం యువకుడ్ని పులివెందుల బ్యాచ్ దారుణంగా కొట్టి చంపింది. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బిజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు. ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదు. గోల్ మాల్ జగన్ రెడ్డి సోదరులను కూడా మోసం చేసాడు. కోట్లు ఖర్చు చేసి జగన్ ని సీఎం చేస్తే రెడ్డి సోదరులకు కనీస గౌరవం దక్కడంలేదు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆయన రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ



గోల్ మాల్ జగన్ నేను రాయలసీమ బిడ్డని అంటాడు కానీ ఆయన రాయలసీమ కు పట్టిన క్యాన్సర్ గడ్డ అని లోకేష్ ధ్వజమెత్తారు. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది. టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11,700 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమే. రాయలసీమ రైతులకు టిడిపి హయాంలో ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసాడు జగన్ రెడ్డి. ఎస్సీ,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ, మిగిలిన వారికి 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. జగన్ దెబ్బకి రాయలసీమ ఎత్తిపోతల పథకం ఎత్తిపోయింది. గ్రీన్ ట్రిబ్యూనల్ లో కేసు ఉందనే సాకుతో వదిలేశారు. వివేకా హత్య కేసులో నిందితులను కాపాడటం పట్ల ఉన్న శ్రద్ధ రాయలసీమ ఎత్తిపోతల పథకంపై లేదు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమత్తు మర్చిపోవడంతో ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. రిలయన్స్, అమరరాజా, జాకీ వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని లోకేష్ పేర్కొన్నారు.

## నందికొట్కూరులో వైసిపి నేతల ఆగడాలు

2019లో నందికొట్కూరు ఎమ్మెల్యే గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్థర్ గారిని మీరు భారీ మెజారిటీతో గెలిపించారు. ఒక్క దళితుడి జీవితం అయినా మారిందా? అని లోకేష్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే గారే రోడెక్కి హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి. ఆర్థర్ గారికి ఆర్డర్ వేసే అధికారాలు లేవు. జగన్ పాలనలో దళితులకు జరుగుతున్న అవమానం చూడాలి అంటే నందికొట్కూరు రావాలి. నందికొట్కూరుని వైసిపి నాయకులు భూకబ్జాలకు, అక్రమ మద్యానికి ల్యాండ్ సెటిల్మెంట్స్ కి అడ్డాగా మార్చేసారు. నందికొట్కూరు లో ఉన్న ఎన్టీఆర్ జలాశయాన్ని కబ్జా చేసారు వైసిపి నేతలు. సుమారు 2 కోట్లు విలువ చేసే భూమి కొట్టేసారు. జలాశయాన్ని పూడ్చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారు. నందికొట్కూరులోని బ్రహ్మం గారి మఠం సమీపంలో 22 ఎకరాల భూమిని సెంటు స్థలాల కోసం ఎకరా 5 లక్షలకు కొని ప్రభుత్వానికి ఎకరా 60 లక్షలకు అమ్మాలని పెద్ద స్కెచ్ వేసారు వైసిపి నేతలు. టీడిపి నాయకుల పోరాటంతో అది ఆగింది. 4 వే రోడ్డులో పోయిన సుమారు 75 సెంట్ల మున్సిపాలిటీ స్థలాన్ని ప్రయివేట్ స్థలంగా చూపించి 2 కోట్ల రూపాయలు ప్రభుత్వ సొమ్ము కొట్టేయాలని చూస్తున్నారు వైసిపి నేతలు. జూపాడుబంగ్లా గ్రామంలో సర్వే నంబర్ 711-2 లో భూమిని వైసిపి నేతలు కొట్టేసారు. టిడిపి హయాంలో గోకులం కి కేటాయించిన భూమిని కబ్జా చేసారు. ఆఖరికి అంగన్వాడీ స్థలాన్ని కూడా కబ్జా చేసారు. ముబారక్ షాదీఖానా పక్కనున్న 20 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని వైసిపి నేతలు కబ్జా చేసి అమ్మేసారు. తెలంగాణ నుండి లిక్కర్ తెచ్చి పెద్ద ఎత్తున ఇక్కడ అమ్ముతున్నారు వైసిపి నేతలు అని ఆరోపించారు.

## టిడిపి హయాంలోనే నందికొట్కూరు అభివృద్ధి



నందికొట్కూరుని అభివృద్ధి చేసింది టిడిపి. రూ.1200 కోట్లతో నందికొట్కూరు నియోజకవర్గంలో తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు.. వంటి అభివృద్ధి పనులు చేసాం అని లోకేష్ వెల్లడించారు. రూ.300 కోట్లతో ముచ్చుమర్రి లిఫ్ట్ 17 నెలల్లో పూర్తి చేసి కేసీ కాలువ, హంద్రీనీవాకు కృష్ణా జలాలు అందించింది టిడిపి. తంగడంచ గ్రామం వద్ద 1,800 ఎకరాల్లో మెగా సీడ్ పార్క్ ఏర్పాటు చేసి.. 30 వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని రూ.100 కోట్లు బడ్జెట్ కేటాయించి టిడిపి ప్రభుత్వం పనులు మొదలు పెడితే... జగన్ వచ్చాక సీడ్ పార్క్ రద్దు చేశారు. జైన్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు తంగడంచ దగ్గర భూములు కేటాయించి టిడిపి ప్రభుత్వంలో పనులు మొదలు పెడితే... జగన్ వచ్చాక పనులు ఆగిపోయాయి. టిడిపి హయాంలో రూ.1,030 కోట్లతో హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు చేపట్టి.. రూ.280 కోట్లు ఖర్చు చేశారు. వైసీపీ వచ్చాక పనులు ఆపేశారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి నందికొట్కూరు మునిసిపాలిటీకి త్రాగునీటి పథకం కోసం పైప్ లైన్ ఏర్పాటుకు టిడిపి హయాంలో రూ.110 కోట్లు కేటాయించాం. ఆ పనులు వైసిపి ప్రభుత్వం ఆపేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లు అయినా అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టలేదని లోకేష్ ఆరోపించారు.

## పాదయాత్రలో హామీలు ఏమయ్యాయి?

జగన్ పాదయాత్రలో భాగంగా నందికొట్కూరు వచ్చినప్పుడు అనేక హామీలు ఇచ్చారని లోకేష్ వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు - గుంటూరు (కేజి) రోడ్డు విస్తరణ, ఆధునీకరణ చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. నాలుగేళ్లు అయినా దిక్కు లేదు. మిడ్తూరు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. అన్ని మండలాల్లోని లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తాం అన్నారు. శ్రీశైలం నీటి ముంపు వాసులకు ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు. నందికొట్కూరులో ఎక్కువగా ఉన్న త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మిడ్తూరు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. నియోజకవర్గంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితులు జీవో నంబరు - 98 మేరకు ఇంకా 674 మంది ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వంలో జాబితా తయారు చేశారు. ఇంతలో ప్రభుత్వం పడిపోయింది. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత మీకు న్యాయం చేస్తామని లోకేష్ వెల్లడించారు.

## రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేస్తాం

నందికొట్కూరు పట్టణంలో కేజీ రోడ్డు విస్తరణలో ఇళ్లు, భవనాలు, దుకాణాలు కోల్పోయే బాధితులకు నష్టపరిహారం అందిస్తామని లోకేష్ చెప్పారు. మొక్కజొన్న రైతుల్ని ఆదుకుంటాం. అవసరమైన కొనుగోలు కేంద్రాలు, గొడౌన్స్ ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తాం. నియోజకవర్గంలో 1400 ఎకరాల ఏపిఐఐసి భూమి ఉంది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తాం. 2014 లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో టిడిపి గెలిచింది 3 సీట్లే. అయినా కర్నూలు జిల్లా ని అభివృద్ధి చేసాం. ఎయిర్పోర్ట్, మెగా సీడ్ పార్క్, మెగా సోలార్ పార్క్, సిమెంట్ ఫ్యాక్టరీలు, 3 వేల కోట్ల తో ఇరిగేషన్ ప్రాజెక్టులు, డెప్యూటీ సీఎం పదవి ఇచ్చాం. 2019 లో 14 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్లు వైసిపి కి ఇచ్చారు. ఉమ్మడి కర్నూలు జిల్లా కి వైసిపి పీకింది ఏంటి? 16 మంది రండి నేను చర్చ కు రెడీ. ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమా? వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి. చంద్రన్నను సిఎం చేసేందుకు సహకరించండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని లోకేష్ వెల్లడించారు.



# చంద్రన్న రైతు పోరుబాట

(మొదటి పేజి తరువాయి)

ప్రశ్నించారు. రైతులతో కలసి స్వయంగా ఆందోళనకు పూనుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు తెరచి ఆఘమేఘాలమీద దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. అయితే అవి కూడా కేవలం కంటితుడుపు గానే వున్నాయని రైతాంగం విమర్శిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన అరకొర సహాయక చర్యలు అన్నదాతలను కష్టాల కడలినుంచి గట్టెంక్కించ లేకపోయాయి. ఒక ప్రభుత్వ నిరాదరణ, మరోవైపు దళారుల దగాకోరు విధానాలతో విసుగెత్తిన అన్నదాతలకు పోరాటమే శరణ్యమయింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటన జరిపి రైతాంగాన్ని ఆ దిశగా సమాయత్త పరిచారు. చంద్రబాబు పోరాట కార్యాచరణ ప్రకటించని పక్షంలో అన్నదాతల పరిస్తితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వుండేది అనటంలో సందేహం లేదు. వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు చేసేందుకు 72 గంటల గడువిస్తూ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. గడువు తీరినప్పటికి వారి కష్టాలు తీరకపోవటంతో చంద్రబాబు స్వయంగా రైతులతో కలసి పాదయాత్ర తలపెట్టారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఇరగవరం వద్ద 12వ తేదీ ఉదయం 'చంద్రన్న రైతు పోరుబాట' పేరుతో పాదయాత్ర ప్రారంభం కానున్నది. ఈ పాదయాత్ర ఇరగవరం నుంచి గోటేరు సెంటరు, గోపాలపురం, కొమరవరం బుపయ్య కాలువ, మీనాక్షీ పెట్రోల్ బంక్ ల మీదుగా తణుకు పట్టణం 12 వ వార్డులో ప్రవేశిస్తుంది. అక్కడ నుంచి మునిసిపల్



ఆఫీసు రోడ్డు, కేశవస్వామి గుడి సెంటర్, పెద్ద వంతెన, నరేంద్ర సెంటర్, వేంకటేశ్వర థియేటర్ సెంటర్, పాలిటెక్నిక్ కళాశాల, ఫ్లై ఓవర్, పైడిపర్రు సెంటర్ ల మీదుగా తేతలి వైజంక్షన్ వద్ద ముగుస్తుంది. అనంతరం సాయంత్రం 5గంటలకు రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరు కానున్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు టిడిపి శ్రేణులు శ్రమిస్తున్నాయి.

## ఇసుక విధానం సరళతరం చేస్తాం

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక పాలసీని సరళతరం చేసి అందుబాటులోకి తెస్తామని తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నందికొట్కూరులో తాపీ వర్కర్స్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇసుక దొరక్క మాకు ఉపాధి కరువైంది.నాలుగేళ్లుగా పనుల్లేక మా కుటుంబాలు అప్పుల్లో కూరుకు పోయాయి. మా పిల్లలకు స్కూలు ఫీజులు కట్టే పరిస్థితులు లేక ఇబ్బందులు పడుతున్నాం. గత ప్రభుత్వంలో 20 మందికి ఉపాధి కల్పించిన తాపీ మేస్త్రి నేడు వేరొకరి కింద పనిచేయాల్సి వస్తోంది. వైసీపీ ప్రభుత్వం సృష్టించిన ఇసుక కొరతతో నిర్మాణం రంగం, దాని అనుబంధ రంగాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో ఇసుక అంతటినీ బినామీ పేరుతో జగన్ అండ్ కో హస్తగతం చేసుకుంది. జిల్లాకొక సామంతరాజును నియమించుకొని రాష్ట్రప్రజలకు ఇసుక దొరకనీయకుండా పొరుగురాష్ట్రాలకు తరలించేస్తున్నారు. గత నాలుగేళ్లలో ఇసుక ద్వారా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రూ.10వేలకోట్లు దోచుకున్నారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమనిధిలోని రూ.2వేల కోట్లను జగన్ దొంగిలించారు. జగన్ రెడ్డి నిర్వాకం కారణంగా 40లక్షలమంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. నిర్మాణరంగానికి గత వైభవం చేకూర్చి కార్మికులకు చేతినిండా పనికల్పిస్తాం. భవన నిర్మాణ సంక్షేమ నిధిని పునరుద్ధరించి, కార్మికులను ఆదుకుంటామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.





## పన్నుల విధానాన్ని సమీక్షిస్తాం

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక పన్నుల విధానాన్ని సమీక్షిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నందికొట్కూరు సుంకాలమ్మ దేవాలయం వద్ద డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. పొరుగు రాష్ట్రానికి, మనకు డీజిల్ రేటు దాదాపు 12రూపాయలు తేడా ఉంది. ఈ కారణంగా కిరాయి పెంచితే బాడిగలు తగ్గిపోతున్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చాక ఈ సమస్యను పరిష్కరించండి. 2014-19 మధ్యలో తుఫాన్ వెహికల్, ఫోర్ వీలర్, ట్రాన్స్ పోర్టు వెహికల్స్ కు గ్రీన్ ట్యాక్స్ రూ.200 ఉంటే, ఈ ప్రభుత్వం వచ్చాక దానిని రూ.5వేలకు పెంచింది. టిడిపి వచ్చాక గ్రీన్ ట్యాక్స్ తగ్గించండి.

చీటికిమాటికీ మాపై చలాన్ల వేసి, మాకు వచ్చే కొద్దిపాటి ఆదాయాన్ని లాగేస్తున్నారు. చలాన్ల బెడద తగ్గించండి. టిడిపి అధికారంలోకి వచ్చాక రోడ్డు ట్యాక్స్ తగ్గించి ఆదుకోండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. కుడిచేత్తో రూ.10 ఇచ్చి ఎడమచేత్తో వంద లాగేయడంలో జగన్ సిద్ధహస్తుడు. వాహనమిత్ర పేరుతో డ్రైవర్లకు రూ.10వేలు ఇచ్చి, చలాన్ల పేరుతో పదిరెట్లు లాగేస్తున్నాడు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచి రవాణా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టారు. జగన్ రెడ్డి అడ్డగోలు పన్నుల కారణంగా రవాణారంగం కుదేలైంది. డ్రైవర్లకు సంక్షేమపథకాలు, చంద్రన్న బీమా వర్తింపజేసి ఆదుకుంటామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



చైతన్యరథం

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై జగన్ కట్టు కథలు : పీతల సుజాత

ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపులపై ముఖ్యమంత్రి గొప్పలు చెబుతుంటే, తల్లిదండ్రులు పిల్లల చదువులకోసం అప్పులుచేస్తుంటే, విద్యార్థులు పడుతున్న తిప్పలు అన్నీఇన్నీకావ ని మాజీమంత్రి పీతలసుజాత ఎద్దేవాచేశారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ "ఫీజురీయింబర్స్ మెంట్ అనేది అన్నివర్గాలప్రజలకు గతప్రభుత్వాలు అందించాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల విద్యకోసం, వారి భవిష్యత్ దృష్ట్యా ప్రభుత్వాలు తూచా తప్ప కుండా ఎన్నిఇబ్బందులు ఉన్నా లెక్కచేయకుండా ఎప్పటికప్పుడు కళాశాలలకు డబ్బులు అందించేవి. ప్రభుత్వసహకారంతో ఫీజులకు ఇబ్బంది లేకపోవడంతో విద్యార్థినీ విద్యార్థులు ప్రశాంతంగా చక్కగా చదువుకునేవారు. జగన్ ప్రభుత్వం 40శాతం ఫీజులు సరిగా కట్టడంలేదని హైకోర్టే చెప్పింది. ఇప్పుడు పరిస్థితి అందుకు పూర్తివిరుద్ధంగా మారింది. జగన్మోహన్ రెడ్డి వచ్చాక ఫీజురీయిం బర్స్ మెంట్ ప్రక్రియను ప్రహసనంగా మార్చాడు. విద్యాదీవెన పేరుతో దగాదీవెన అమలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుతున్నాడు. జగన్మోహన్ రెడ్డికి బటన్ నొక్కడంతప్ప, ప్రజల సమస్యలు, వారిబాగోగులు, విద్యార్థినీవిద్యార్థుల భవిష్యత్ గురించిన ఆలోచనలేదు. రాష్ట్రహైకోర్టే ప్రభుత్వం ఫీజులు సరిగా కట్టడంలేదని 40శాతం చెల్లింపులు సరిగా లేవని స్పష్టంగా చెప్పింది. న్యాయస్థానం వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి ఏంచెబుతాడు..ఎవరిని నిందిస్తాడు అని ప్రశ్నించారు. టీడీపీప్రభుత్వం రూ.1800 కోట్ల ఫీజురీయింబర్స్ మెంట్ సొమ్ము బకాయిపెట్టిందని జగన్ చెప్పడం పచ్చి అబద్ధం. ప్రభుత్వమే ఇంకా రూ.400 కోట్లు చెల్లించాలని విద్యాసంస్థల యాజమాన్యాలు చెప్పలేదా అని అడిగారు. 2017-19 మధ్య గతప్రభుత్వం రూ.1800కోట్ల ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ పెట్టిందని, అప్పటి బకాయిలు తానుచెల్లిస్తున్నానని జగన్మోహన్ రెడ్డి, ఆయన మీడియాతో అసత్యప్రచారం చేయిస్తున్నారు. జగన్ పత్రికల్లో చెప్పేది, బహిరంగసభల్లో చెప్పేవి అన్నీ అబ ద్ధాలే. గతప్రభుత్వం బకాయిలు పెట్టడం.. తానుచెల్లించడం అంతా అబద్ధమే. ఇటీవల ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సమావేశమై ప్రభుత్వం తమకు రూ.400కోట్ల వరకు చెల్లించాలని చెప్పాయి. ఆ బకాయిలు చెల్లించాలన్న విద్యాసంస్థలపై ప్రభుత్వం కక్షసాధింపులకు పాల్పడుతూ, ఇచ్చింది తీసుకోవాలని యాజమాన్యాలను బెదిరిస్తోంది. మాటవినకపోతే విద్యాసంస్థల్ని మూసేయిస్తామని జగన్ ప్రభుత్వం హెచ్చరిస్తోంది. జగన్ హయాంలో రాష్ట్రం లో పదోతరగతి ఉత్తీర్ణతాశాతం దారుణంగా పడిపోయింది. పదోతరగతే కాదు, ఇంటర్, ఆపై చదువుల్లో విద్యార్థులు బాగా వెనుక పడిపోయారు. చంద్రబాబుహయాంలో పదోతరగతి ఉత్తీర్ణ తాశాతం 95శాతముంటే, జగన్మోహన్ రెడ్డి వచ్చాక ఏటాతగ్గిపోతోంది. ప్రభుత్వంసకాలంలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు చెల్లించకపోవడం, ప్రైవేట్ కళాశాలలు పెట్టే ఒత్తిడితట్టుకో లేక ఇంటర్ విద్యార్థులు చదువుమధ్యలో ఆపేయడమో, చదువుకి స్వస్తిచెప్పడమో, లేక బలవన్మరణాలకు పాల్పడటమో చేస్తున్నారు. జగన్ తాను ఇచ్చిన హామీని సక్రమంగా నేరవేరిస్తే విద్యార్థుల జీవితాలు మధ్యలో అర్థంతరంగా ముగుస్తాయా అని ఆమె వాపోయారు. జీవో 77తో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఉన్నతవిద్యను దూరం చేసిన జగన్, వారికి మేనమామా? విద్యాదీవెన, వసతిదీవెన కింద జగన్ విద్యార్థులకు రూ.5వేలకోట్లు చెల్లించాలి. ఆసొమ్ము బకాయిపెట్టడంతో విద్యాసంస్థలు ఫీజులకోసం విద్యార్థుల మెడపై కత్తిపెడుతున్నాయి. దళితబిడ్డలకు తాను మేనమామను అని చెప్పిన జగన్ తనమేనల్లుళ్లు, మేనకోడళ్లు ఎందు కు ప్రాణాలు తీసుకుంటున్నారో చెప్పాలి. జీవో-77 తీసుకొచ్చి, పీజీ విద్యార్థులకు రీయింబర్స్ మెంట్ లేకుండా చేసిన జగన్ నిర్వాకం ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉన్నతవిద్యను దూరం చేసింది. ఫీజురీయింబర్స్ మెంట్ సొమ్మును విద్యాదీవెన పథకంకింద ఏటా 4విడతల్లో చెల్లిస్తా నన్నజగన్ 4ఏళ్లలో 16 సార్లుచెల్లించాలి. చెప్పినప్రకారం సక్రమంగా ఒక్కసంవత్సరం కూడా చెల్లించలేదు. వైసీపీప్రభుత్వం నేటికి విద్యాదీవెన కిందే రూ.2,400కోట్లు చెల్లించాల్సిఉంది. అలానే వసతిదీవెన కింద రూ.2,400కోట్లు బకాయిపెట్టింది. మొత్తంగా జగన్ ప్రభుత్వం విద్యార్థులకు రూ.5వేలకోట్లవరకు చెల్లించాల్సి ఉంది. జగన్ విద్యాసంస్థలకు పెట్టిన బకాయి లు విద్యార్థుల భవిష్యత్ కు బంధనాలుగా మారాయి. జగన్ బకాయిలు విద్యార్థులమెడలపై కత్తులుగా మారాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువులు పూర్తిచేసికూడా సర్టిఫికెట్లకోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి. డబ్బులు కట్టాల్సిందే అంటూ విద్యాసంస్థలు ఒత్తిడి చేస్తుండటంతో విద్యార్థులకు ఏంచేయాలో పాలుపోని పరిస్థితి. మరోపక్క తమబిడ్డల భవిష్యత్ ఏమిటా అని తల్లిదండ్రులు తీవ్రంగా ఆందోళనచెందుతున్నారు. ఇకనైనా జగన్ విద్యార్థుల భవిష్యత్ దృష్టిలోపెట్టుకొని తక్షణమే రూ.5వేలకోట్లను విడుదలచేయాలని డిమాం డ్ చేస్తున్నాం. చంద్రబాబు రైతులవద్దకెళ్లి, వారిసమస్యలు తెలుసుకునేవరకు ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులేం చేశారు? ప్రజలమధ్య విద్వేషాలు రాజేసి, రాజకీయాలు చేయడం జగన్ కే బాగాతెలుసు. ఎన్నికలకు ముందు విచ్చలవిడిగా హామీలిచ్చిన జగన్,



ముఖ్యమంత్రి అయ్యాక అన్నీ విస్మరించి తాడేపల్లి ప్యాలెస్ కే పరిమితమయ్యాడు. రాష్ట్రం మునిగిపోతున్నా, ప్రజలు చనిపోతున్నా ముఖ్యమంత్రికి పట్టదు. మంత్రులేమో అకాలవర్షాలకు, వర్షాలకు తేడా తెలుసుకో కుండా మాట్లాడుతున్నారు. ప్రతిపక్షనేత రైతులవద్దకు వెళ్లి, వారిని పరామర్శించేవరకు ప్రభుత్వంలో, అధికారుల్లోచలనంలేదు. ప్రతిపక్షనేత రైతులవద్దకు వెళ్లేవరకు వారిముఖం కూడా చూడని జగన్మోహన్ రెడ్డి, మంత్రులే రాజకీయాలుచేస్తున్నారు. అన్నంపెట్టే రైతుల్ని ఎర్రిపప్పలు అనే మంత్రులు కూడా మంత్రులేనా? చంద్రబాబుగారు క్షేత్రస్థాయిలో రైతులవద్దకు వెళ్లేవరకు అధికారలు కనీసంధాన్యం గోతాలు కూడా ఇవ్వలేదు. ఆయన వస్తున్నారనితెలిసి అప్పటికప్పుడు హడావుడిచేసినవారు, చంద్రబాబు రాకముందు ఎందుకు రైతులగోడు పట్టించుకోలేదు? రాజకీయాలు చేయడం, ప్రజలమధ్య విద్వేషాలు రాజేసి రెచ్చగొట్టిపబ్బంగడుపుకోవడం వైసీపీకి, జగన్మోహన్ రెడ్డికే బాగాతెలుసు. రంగు మారిన, తడిచిన ధాన్యాన్ని నిల్వచేసుకోవడానికి సరిపడా గోదాములు, గోతాలు కూడా అందించలేని దుర్భరస్థితిలో ఈ ప్రభుత్వంఉంది. టీడీపీఅధినేత చంద్రబాబు రైతులకోసం 12వతేదీన పాదయాత్ర చేయబోతున్నారు. జగన్ ప్రభుత్వం రైతుల్ని ఆదుకునేవరకు ప్రతిపక్షనేత ఊరుకోరు." అని సుజాత స్పష్టంచేశారు.

# ప్రభుత్వ అజాగ్రత్త వల్లే రైతులకు అపార నష్టం : శ్యామచంద్ర శేషు

వైసీపీప్రభుత్వం సకాలంలో స్పందించి ముందస్తుచర్యలు తీసుకోనందునే అకాలవర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, గోదావరి జిల్లాల్లోని రైతులతో పాటు, కృష్ణాడెల్టా ప్రాంతంలోని రైతాంగం పంటలుకోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, అలాంటివారిని ఆదుకోవాల్సిన మంత్రే వారిని ఎర్రిపప్ప అనడం బాధాకరమని టీడీపీ అధికారప్రతినిధి దాసరి శ్యామచంద్ర శేషు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుల్ని ఎర్రిపప్పలు అని అవమానించిందికాక, ఆపదానికి కొత్తనిర్వచనం చెప్పిన మంత్రికారుమూరి తక్షణమే రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. " రైతుల్ని ఎర్రిపప్ప అన్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆ పదానికి బుజ్జికన్నా అనే సరికొత్త నిర్వచనం చెప్పారు. ఆయనమాటప్రకారమే మేంకూడా మంత్రిని ఎర్రిపప్పా అనే సంబోధిస్తూ, ఎర్రిపప్ప మంత్రిగారు ఇప్పటికైనా రైతుల్ని అవమానించడం మానుకోండి. వారిని దుర్భాషలాడటం ఎంతవరకు సబబో మీరే సమాధా నంచెప్పండి. గోదావరి జిల్లాల రైతుల్ని అవమానించిన మంత్రి కారుమూరి తనతప్పు తెలుసుకొని వెంటనే వారికి బహి రంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు. చంద్రబాబు గోదావరిజిల్లాల్లో రైతుల్ని పరామర్శించి వెళ్లాకే ప్రభుత్వంలో కదలికవచ్చింది. ఆఘమేఘాలమీద హుటాహుటిన ధాన్యంకొనుగోళ్లకు తెరలేపింది. గతంలో కూడా గోదావరి ప్రాంతంలో వరదలువచ్చి ధాన్యం రైతులు దెబ్బతింటే, చంద్రబాబుగారు ప్రభుత్వం తరుపునే ధాన్యంకొనుగోళ్లు జరిపించారు. ప్రతిధాన్యం గింజా కొని రైతులకు సకాలంలో డబ్బులు ఇచ్చారు. అలానే తిత్లీ, హుద్ హుద్ వంటి తుఫాన్ల సమయంలో ఆయన సకాలంలో స్పందించి వ్యవస్థల్ని అప్రమత్తంచేసి, ప్రజల్ని రైతుల్ని ఆదుకోవడానికి ముందస్తు చర్యలు చేపట్టారు. ఏప్రియల్ 1వ తేదీనుంచి వరికోతలుప్రారంభమైతే, ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు జరపలేదు. సకాలంలో ధాన్యం సేకరించని ప్రభుత్వనిర్లక్ష్యమే నేడురైతుల కష్టాలకు కారణం. తడిచిన ధాన్యం ఆరబెట్టుకోవడానికి కూడా రైతులకు సరైన స్థలాలులేవు. మొలకెత్తిన ధాన్యం, మొక్కజొన్న కళ్లముందే కుళ్లిపోతుంటే ఏలూరుజిల్లా రైతాంగం బోరుమంటోంది. 17శాతం కంటే తేమఎక్కువ ఉంటే ధాన్యంకొనమని చెప్పడం రైతుల్ని వంచించడం కాదా అని ప్రశ్నించారు. రైతులవద్ద ఉన్నధాన్యం మొత్తం కొనాలని కోరుతూ, నేడు ఏలూరు జిల్లా కలెక్టర్ని కలిస్తే, ఆయన కేంద్రప్రభుత్వ నిబంధనలప్రకారమే ధాన్యం కొంటామంటున్నారు. తేమశాతం 17శా తానికంటే ఎక్కువ ఉంటే ధాన్యంకొనమని కలెక్టర్ ఖరాకండిగా చెప్పేశారు. ప్రభుత్వ నిర్వాకంతో రైతులునష్టపోతే, ధాన్యం తడిసిపోతే, వారికి న్యాయంచేయాల్సింది ఎవరు? రైతులుమరలా వ్యవసాయం చేసేదిశగా ప్రోత్సహించాల్సిన ప్రభుత్వమే ఇలా నిర్లక్ష్యంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు. నష్టపోయినరైతులకు అర్థరూపాయి సాయం కూడా చేయరా అని అడిగారు. రైతుభరోసా కేంద్రాలు అవినీతి, మోసాలకు కేంద్రాలుగా మారాయి. ఒకబస్తా ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం రైతునుంచి రూ.220 వరకు వసూలుచేస్తోంది. ధాన్యం గోతాలు కూడా ఇవ్వలేని ఈప్రభుత్వం ఒక ప్రభుత్వమా? నానాఅవస్థలు పడి గోతాలుసంపాదించి, సొంతఖర్చులతో ధాన్యం మార్కెట్ కు తీసుకెళ్తే అక్కడకూడా మిల్లర్లతో కలిసి ప్రభుత్వం దోచుకుంటోంది. మిల్లర్లపై, దళారులపై కుంటి సాకులుచెప్పి, రైతుల్ని దోచుకోవడానికే ఈ ప్రభుత్వం ఉందా? సకాలంలో రైతులవద్ద ధాన్యంకొని, వారికి వెంటనే డబ్బులిచ్చి న్యాయంచేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి లేదా అని ప్రశ్నించారు. జగన్ వచ్చాక రైతులకు ఒక్క చిన్న పరికరం ఇచ్చిందిలేదు. ప్రతిధాన్యం గింజా జగన్ ప్రభుత్వమే కొనాలి. తాను ఇచ్చిన హామీప్రకారం జగన్ తక్షణమే రూ.3వేలకోట్ల ధరలస్థిరీకరణ నిధి ఏర్పా టు చేయాలి. మంత్రి కారుమూరి రైతుల్ని అవమానించినందుకు వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. 12వతేదీన చంద్ర బాబు తలపెట్టిన పాదయాత్రను రైతులు విజయవంతం చేయాలి. ప్రతిపక్షాలను, ప్రశ్నించేవారిని వేధించడం, రజనీకాంత్ లాంటివారిని విమర్శించడం మాని జగన్మోహన్ రెడ్డి రైతులవెతల గురించి ఆలోచించాలి." అని శ్యామచంద్రశేషు సూచించారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏ వర్గమూ ప్రశాంత జీవనం గడిపే పరిస్థితులు లేవు. తాలిబన్ తరహా పాలన కొనసాగిస్తూ మైనారిటీలకు నరకం చూపిస్తున్నారు. తాజాగా మదనపల్లిలో మైనారిటీ యువకుడు అక్రమ్ ను పులివెందుల బ్యాచ్ అన్యాయంగా పొట్టనబెట్టుకుంది. - నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

## "జగనన్నకు చెబుదాం" ఒక బూటకం



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సమస్యలపై బాధితులు జగనన్నకు చెప్పాలా. లేక ఆపరేటర్‌కు చెప్పాలా అంటూ టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఎద్దేవా చేశారు. గుంటూరు టిడిపి పార్టీ నగర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం పచ్చి బూటకమన్నారు. అది చంద్రబాబు నాయుడు గతంలో రూపొందించిన సీఎం కనెక్టు కార్యక్రమానికి కాపీ అని తేల్చి చెప్పారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం పేరు విన్న బాధితులు తమ గోడు జగన్‌కు చెప్పుకోవచ్చని ఆశగా ఫోన్ చేస్తే ఆపరేటర్లు ఫోనెత్తి షాకులిస్తున్నారని అన్నారు. జగనన్నకు చెబుదాం అంటూ పాత ఫోన్ నెంబర్లే ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే స్పందన కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదులకు పరిష్కారం లేకపోగా ఈ కొత్త కార్యక్రమం వల్ల ప్రజలకు వరిగేదేమీ లేదన్నారు. ఇది ప్రజలను తప్పుదారి పట్టించే చర్యగా డేగల అభివర్ణించారు.

## రైతుల కోసం పోరాటాలు



వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఏ ఆంక్షలు పెట్టకుండా ప్రతి రైతు నుండి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కాకినాడ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. కాకినాడ జిల్లా టీడీపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఈనెల 11. వ తేదీ గురువారం మధ్యాహ్నం 3. గంటలకు. కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు చేరుకుని రైతులు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో గల నియోజకవర్గ ఇంచార్జ్ లు. ముఖ్య నేతలు రైతుల డిమాండ్ లతో కూడిన విజ్ఞపన పత్రమును జిల్లా కలెక్టర్ కి అందజేయడం జరుగుతుందని నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు. జిల్లా నాయకులు. కార్యకర్తలు. పాల్గొనాలని నవీన్ కోరారు.

## ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద టీడీపీ నేతల ధర్నా



రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఏలూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట బుధవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన ధాన్యం మొక్కజొన్న, కోకో, మామిడి పంటలను రాశులుగా పోసి ధర్నా నిర్వహించారు. అనంతరం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

# నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి: ఆలం



అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసనాయుడు అన్నారు. నార్పల మండలం కేంద్రంలో బుధవారం టిడిపి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరస నాయుడు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతుల వివరాలు నమోదు చేసుకొని నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను నట్టేట ముంచిందన్నారు. మార్చి నెలలో భారీ వడగండ్లు పడి నార్పల మండలంలో అరటి. బొప్పాయి. మొక్కజొన్న తదితర పంటలు దెబ్బతిన్న ఇంత వరకు అధికారులు అంచనా కూడా వేయలేదన్నారు. అధికారులు పొలాల్లోకి వెళ్లి అకాల వర్షానికి పంట నష్ట పోయిన అర్హులు అయిన రైతుల జాబితా తయారు చేసి నిజంగా పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందజేయాలని టిడిపి పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ క్రాప్ బుకింగ్ సంబంధం లేకుండా అధికారులు పొలాల్లోకి వెళ్లి పంట వేసి నష్ట పోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిట్టు రంగారెడ్డి. మండల కన్వీనర్ ఎర్రి నాగప్ప, తెలుగు యువత చంద్రబాబు. క్లస్టర్ ఇంచార్జ్ పి ఎల్ లక్ష్మీనారాయణ. కుళ్లాయప్ప, రైతు సాధికారిక కమిటీ రాజగోపాల్, సర్పంచ్ నాగార్జున, గ్రామ కమిటీ అధ్యక్షుడు భక్తవత్సల, సత్తి, దాసరి రాము. బూత్ కమిటీ నాగేంద్ర, చక్రవర్తి, గణేషు మహేష్ హరీష్ తలారి మహేష్ వంశి. మధు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



విజయనగరం జిల్లా గొర్ల మండలం మన్యపురిపేట గ్రామంలో వైసీపీ పార్టీ గ్రామ ఉపసర్పంచ్ మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ కుటుంబాలు మరో 20 కుటుంబాలు వైసీపీ పార్టీ విడిచి తెలుగుదేశం పార్టీలో చేరారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో వీరంతా పార్టీ కండువాకప్పుకున్నారు. ఈ నాలుగేళ్లలో కనీసం అభివృద్ధి పళ్ళ జరగలేదని గ్రామాలు ఇటువంటి అభివృద్ధి నోచుకోలేదని దీంతో వీరంతా విసిగి చెంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి: డేగల కృష్ణమూర్తి



సింగనమల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం టీడిపి నాయకులు తమ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ గతంలో కురిసిన వర్షాలకు. ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి. సింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

అకాల వర్షాలతో గుంటూరు. బాపట్ల. పల్నాడు జిల్లాల్లో పంటలు తడిసిపోయి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిడిపి నేతలు అయా ప్రాంతాల్లో ఆందోళనలు చేశారు. రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవడంతోపాటు తడిసిన జొన్న. మొక్కజొన్న. ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనల పేరుతో పెట్టుబడి రాయితీ అందించకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం రైతులను ఆదుకోవాలనే డిమాండ్‌తో అధికారులకు వినతిపత్రాలు అందించారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు. ప్రత్తిపాడు మండలాల్లో తెదేపా నేతలు తహశీల్దార్లకు వినతిపత్రాలు ఇచ్చారు. పెదకాకానిలో తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేసిన నేతలు అనంతరం వినతిపత్రం ఇచ్చారు.

# జగన్‌కు రాజకీయ దాహం

రాజకీయాలలో అధికారమే పరమావధి. దానిని దక్కించుకోవడానికి దక్కిన తర్వాత నిలబెట్టుకోవడానికి ఎటువంటి అఘాయిత్యాలకైనా తెగిస్తారు. దీని ఉదాహరణగా చరిత్రలో ఎన్నో సంఘటనలు మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది. వర్తమాన రాజకీయాల్లో సైతం ఇందుకు చాలానే ఉదాహరణలు ఉన్నాయి. ప్రస్తుతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడుకోవాలి. తండ్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా అడ్డదారుల తొక్కి తరతరాలు కావాల్సినంత సంపాదించుకొని కేసుల్లో ఇరుక్కున్నాడు. ఈ కేసుల్లో జైలు జీవితం గడిపిన జగన్ బెయిలు పై బయటకు వచ్చినా సిబిఐ. ఈడీ కత్తులు వేలాడుతూనే ఉన్నాయి. జగన్ ఎంతటి మొండి వాడో , శాడిస్టొ అంతకంటే ఎక్కువగా అధికార మదాన్ని నెత్తికి ఎక్కించుకున్న వ్యక్తి. అధికారాన్ని కాపాడుకోవడానికి ఎంతటికైనా తెగిస్తాడన్నది ముమ్మాటికీ నిజం. ఇందులో బంధుప్రీతికి ఆ స్కారమే లేదు. తల్లి. చెల్లి. బాబాయ్ వంటి వరుసలు ఏమాత్రం ఆయనకు గుర్తుకు రావు. జగన్ పై ఉన్న కేసుల్లో భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఎవరికి తెలియదు. జరగరానిది జరిగితే మళ్ళీ జైలుకు వెళ్లాల్సి వస్తుందేమోనన్న అనుమానంతో జగన్ తన తల్లిని. చెల్లిని దూరంగా పెట్టాడు.

తన భార్య భారతి మాత్రమే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే విధంగా మార్గం సుగమం చేసుకున్నాడు. ఎలా జరిగిందో ఏమిటో తెలియదు గానీ బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యతో తండ్రి తరపున నుంచి ముఖ్యమంత్రి పదవికి ఎటువంటి పోటీ లేకుండా పోయింది. తండ్రి రాజశేఖర్ రెడ్డి హితులను. అభిమానులను. శ్రేయోభిలాషులను పక్కకు తప్పించేసాడు జగన్. భవిష్యత్తులో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎటువంటి తిరుగుబాటు రాకుండా వాళ్లందర్నీ అనగాదొక్కేశాడు. జీతగాళ్ల మాదిరిగా పనిచేసే వాళ్ళను మాత్రం తనతో అట్టి పెట్టుకున్నాడు. సోనియాగాంధీపై తిరుగుబాటు చేసి సొంత పార్టీ ఏర్పాటు చేసినప్పుడు విమర్శించిన వాళ్లను దూరంగా నెట్టేసాడు. తన కష్టాల్లో ఉన్నప్పుడు. జైలు జీవితం గడిపినప్పుడు తోడుగా ఉన్న వాళ్లను మర్చిపోయినట్టు నటిస్తూ దూరంగా జరిగిపోయాడు. రాజకీయాల్లో ఉచ్ఛ, నీచాలు నీతి నియమాలు ఉండవని జగన్ నిరూపించాడు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో స్నేహంగా ఉన్నట్టు జగన్ నటిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నాడు. అయితే ఎంత కాలంలో నటించగలడో తెలీదు. జగన్ ఏమాత్రం తోకజాడించినా బిజెపి కేంద్ర నాయకత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తి లేదు. బిజెపి ప్రస్తుత అనుసరిస్తున్న వివరాలు ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. జగన్ ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్ళేది రాష్ట్ర ప్రయోజనాలు కోసం కాదన్నది అందరికీ తెలుసు. తనపై ఉన్న కేసుల తుట్టెను కేంద్రం కదల్చకుండా జాగ్రత్త పడటానికి జగన్ ఢిల్లీ యాత్రల ప్రధాన ఉద్దేశం.

# చిత్తు చేసే మత్తు, వీడితేనే భవిష్యత్తు !

మత్తు బలే గమ్మత్తుగా ఉంటుంది. యువతను ఆకర్షించి ఆడిస్తుంది. వ్యసనంగా మారి చిత్తు చేస్తుంది. దారి తప్పిస్తుంది. దొంగతనాలు చేయిస్తుంది. ప్రమాదాలకు దారితీస్తుంది. ఆత్మహత్యలు, హత్యలు చేయిస్తుంది. డిప్రెషన్, ఉద్వేగ లోపాలకు దారి తీస్తుంది. నేరాలు చేయిస్తుంది. ప్రాణాలు తీస్తుంది. అందుకే మత్తు వీడితేనే భవిష్యత్తు బాగుంటుంది అంటున్నారు సామాజిక వేత్తలు. తాజాగా విజయవాడ సమీపంలో గంజాయి మత్తులో జరిగిన చిన్న గొడవ అజయ్ సాయి ప్రాణాలు తీసింది. మరో ఐదుగురిని హంతకులను చేసింది. మద్యం మత్తులో తల్లి, భార్యా పిల్లలను హతమార్చిన వారి కథనాలు వార్తలకు ఎక్కుతున్నాయి. మత్తులో అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన వారి కథలు వింటుంటాము. కాబట్టి మత్తు వల్ల కలిగే దుష్ఫలితాలు, నివారణ మార్గాలు తెలుసుకోవడం అవసరం. దేశానికి యువత వెన్నెముకఅంటారు. మన దేశంలో 35 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న వారు 65 శాతం మంది ఉన్నారని అంచనా. మానవ వనరులలో మనం ప్రపంచంలోనే అగ్ర స్థానంలో ఉన్నాము. యువశక్తిని పూర్తి స్థాయిలో ఉపయోగించు కుంటే మనం త్వరలో అభివృద్ధి చెంది అగ్ర రాజ్యాల సరసన నిలుస్తామని ఆర్థిక నిపుణులు అంటున్నారు. అయితే మన యువతలో కొందరిని మద్యం మహమ్మారి చిత్తు చేస్తున్నది. మద్యంతో పాటు కొందరు గంజాయి సేవనం, ధూమపానం వంటి వ్యసనాల ఊబిలో కూరుకు పోతున్నారు. తాజాగా 15-24 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతపై మద్యం, డ్రగ్స్, ధూమపానం తదితర వ్యసనాల చెడు ప్రభావం ఏమేరకు ఉందో వివరిస్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలను విడుదల చేసింది. దాని ప్రకారం మన దేశంలో 15-19 మధ్య వయసు ఉన్న ప్రతి నలుగురిలో ఒకరు మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారు. డ్రగ్స్ అలవాటు ఉన్న వారిలో ఎక్కువగా గంజాయిని సేవిస్తున్నారు. ఇక 15-16 వయస్సులో ప్రతి 20 మందిలో ఒకరు అంటే 5శాతం మేర గంజాయి సేవిస్తున్నారు. 13-15ఏళ్ల వయసు వారిలో 10మందిలో ఒకరు దూమపానం చేస్తున్నారు. దేశంలో గంజాయి సరఫరాలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది. టీన్ ఏజ్ పిల్లలు, యువతీ యువకులు సరదా కోసం మత్తుకు అలవాటు పడతారు. తోటి వయసు వారి ప్రభావం వల్ల దారి తప్పు తుంటారు. సరదాగా అలవాటు అయిన కొందరిలో మత్తు వ్యసనంగా మారుతుంది. మత్తుకు బానిసలు అయిన వారిలో అనేక మానసిక. శారీరక సమస్యలు తలెత్తుతాయి. మెదడులో ఉద్వేగాలను నియంత్రించే భాగం గతి తప్పుతుంది. నాడీ వ్యవస్థ విపరీతంగా స్పందించడం వల్ల నియంత్రణ కోల్పోతారు. ఏకాగ్రత. జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. దీనివల్ల చదువులో వెనుకబడుతారు. కోపం,ఆవేశం ఒత్తిడి. ఆందోళన డిప్రెషన్ ఇతర సమస్యలు తలెత్తుతాయి. దీనివల్ల కొందరు హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. కొందరిలో శృంగార సామర్థ్యం దెబ్బతింటుంది. దీని వల్ల దాంపత్య జీవితంలో సమస్యలు తలెత్తుతాయి. వివాహేతర బంధాలు పెరగడంలో దీని ప్రభావం కూడా ఉంటుంది.దాంపత్యం దెబ్బతిని పోలీసు కేసులు, విడాకులకు దీస్తున్న దాఖలాలు ఉన్నాయి. మత్తులో మోటారు సైకిల్, ఇతర వాహనాలు అధిక వేగంతో నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయి. వల్ల అంగ వైకల్యం, ప్రాణ నష్టం జరుగుతున్న సంఘటనలు ఉన్నాయి. కొంత మంది మద్యం, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు కొనడడం కోసం ఇంటా బయట దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. తమ పిల్లల నడవడిక, వారి వ్యవహారతీరును గమనిస్తూ ఉండాలి. పిల్లలు చెడు దారిలో పోకుండా చూసుకోవడం ఎంతో అవసరం. చెడు అలవాట్లు, వ్యసనాలు ఉన్నవారిని సులభంగా గుర్తించవచ్చు. వారి కళ్లలో తీక్షనత. ఆందోళన కనిపిస్తుంది. అవేశపూరిత ప్రవర్తన కనపరుస్తారు. వంటరిగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటారు. చేసే పని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. కోపం అవేశం ప్రదర్శిస్తుంటారు.తల బాదు కోవడం. చేతిలోని వస్తువు పగల గొట్టడం చేస్తుంటారు. వారి పెదాలు తదారి పోతుంటాయి. కళ్ళు మూతలు పడుతుంటాయి. ఒక విధంగా చెప్పాలంటే డిప్రెషన్, సైకోసిస్ రుగ్మతల లక్షణాలు కనిపిస్తుంటాయి. అనుమానం వచ్చిన వెంటనే వారిపై ఒక కన్నేసి ఉంచాలి. అనునాయించి వివేకం కల్పించాలి. అవసరమైతే సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ చేయించాలి.పరిస్తితి తీవ్రంగా ఉంటే మత్తు విముక్తి కేంద్రాలలో చికిత్స చేయించక తప్పదు. అలాగే సామాజిక సంస్థలు, విద్యా సంస్థలు బాధ్యత తీసుకుని యువత, విద్యార్థుల్లో అవగాహన కల్పించాలి. పోలీసులు గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ సరఫరా చేసే వారిని ఉక్కు పాదంతో అణచి వేయాలి. ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా వ్యసనాల నియంత్రణకు కృషి చేయాలి.



డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి
టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి

# టిడిపి అధినేతను కలిసిన గన్నవరం టిడిపి కార్యకర్తలు,నేతలు



గన్నవరంలో వైసీపీ అక్రమ కేసుల్లో బాధితులైన టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఉండవల్లిలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో ఆయన నివాసంలో సమావేశం అయ్యారు. ఫిబ్రవరి 20వ తేదీన వైసీపీ రౌడీ మూకలు గన్నవరం టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశాయి. కార్యాలయంలో ఉన్న కార్లు, ఇతర వాహనాలను తగులబెట్టారు. కార్యకర్తలపై దాడులు చేశారు. అయితే నాటి దాడులకు పాల్పడిన వైసీపీ గూండాలపై చర్యలు తీసుకోకుండా... బాధితులైన టీడీపీ కార్యకర్తలపై పోలీసులు కఠిన సెక్షన్ లతో కేసులు పెట్టారు. స్థానిక సిఐతో పాటు వైసీపీ కార్యకర్తల ఫిర్యాదులు ఆధారంగా 27 మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు పై అక్రమ కేసులు పెట్టారు. హత్యాయత్నం, అట్రాసిటీ వంటి సెక్షన్ లు జోడించి 13 మందిని జైలుకు పంపారు. కోర్టుకు వెళ్లడం ద్వారా మరో 14 మంది ముందస్తు బెయిల్ పొందారు. ఈ రోజు ఉండవల్లిలో పార్టీ అధినేతతో భేటీ అయిన వీరంతా నాటి కేసులు, పోలీసుల, వైసీపీ నేతల వేధింపులు, బెదిరింపులను వివరించారు. అరెస్టు సమయంలో కొందరు పోలీసులు వ్యవహరించిన తీరును ప్రత్యేకంగా అధినేత దృష్టికి తెచ్చారు. అక్రమ కేసుల విషయంలో పార్టీ అండగా ఉంటుందని.. కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా ఉండా లని చంద్రబాబు నాయుడు వారికి సూచించారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని పార్టీ అన్నిటికీ సమాధానం ఇస్తుందని నేతలకు చంద్రబాబు భరోసా ఇచ్చారు. ధైర్యంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని వారికి చంద్రబాబు నాయుడు సూచించారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

> సీఎం జగన్ ధాన్యానికి మద్దతు ధర ఎంత ఇస్తారో.. ఎప్పుడు ఇస్తారో తెలియదు. మిల్లర్లు చెప్పిందే ధర ఇచ్చినప్పుడే సొమ్ము. గన్నీలు, హమాలీలు, రవాణా చార్జీలూ రైతులనెత్తినే. రజీ ధాన్యం కొనుగోళ్లు మొత్తం ఆఫ్ లైన్ లోనే ! రైతు కష్టాన్ని మిల్లర్లు, దళారులకు అప్పచెబుతారా ? - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



# వైసిపి ప్రభుత్వంలో దళితులకు నిధులు ఇవ్వడం లేదు

మదనపల్లి షాజహాన్ బాషా కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు జరిగిన విలేకరుల సమావేశంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్ జే వెంకటేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో దళితులను బలహీన వర్గాల ప్రజలను మైనారిటీ ప్రజలను హింసించి వేటాడి చివరకు అన్ని వర్గాలు అయిపోయిన తర్వాత తన సొంత పార్టీ వ్యక్తుల మీద శాడిజం చూపిస్తూ సైకో పాలన ఎలా ఉంటుందో అర్థమయ్యే విధంగా జగన్మోహన్ రెడ్డి పాలన చేస్తున్నాడని ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం రామచంద్రపురం వైసీపీకి చెందిన మహిళ సర్పంచ్ ధనలక్ష్మి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని లక్షల రూపాయలు ఖర్చు చేసి పనులు చేసి సకాలంలో బిల్లులు రాక అప్పుల వారికి సమాధానం చెప్పలేక ఆమె ఆత్మ హత్య చేసుకున్నదని ఇలాగే ఎంతోమంది కాంట్రాక్టులు గా పనిచేసే నీరు చెట్టు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద బిల్లులు ఇవ్వక పోవడంతో అనేకమంది ఆత్మహత్య చేసుకున్నారని ఈ పాపం ఊరికే



పోదని జగన్మోహన్ రెడ్డిని వెంటాడుతుందని తెలిపారు. నిజానికి ఎమ్మెల్యే వేణుగోపాలరావు సంవత్సరం ముందు ఒంగోలులో జరిగిన సమావేశంలో పార్టీకి కష్టపడిన కార్యకర్తలకి కొన్ని పనులు కేటాయించడం జరిగిందని వాటికి సకాలంలో బిల్లులు ఇవ్వలేదని చెప్పారు. దానికి ఆ ఎమ్మెల్యేని అసమ్మతివాదిగా చిత్రీక రించారు. ఇప్పుడు దాని ఫలితంగా పనులు చేసిన వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారు సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అరగుండులు గీయించుకుంటున్నారు. ఒక సర్పంచ్ తన చెప్పుతో తానే కొట్టుకుంటున్నాడు. ఈ విధంగా గతంలో ఏ ప్రభుత్వంలోనూ జరగలేదు సర్పంచులుగా గెలిచిన వాళ్ళ కనీసం వీధి దీపాలు వెలిగించలేని స్థితిలో ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారు. పంచాయతీలకు కేంద్రం మంజూరు చేసే 14వ ఆర్థిక సంఘం మరియు 15వ ఆర్థిక సంఘం నిధులు 8600 కోట్లను ప్రభుత్వం అక్రమంగా దారి మళ్ళించిందని తిరిగి వాటిని పంచాయతీలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిధుల లేమితో పంచాయతీలు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నోచుకోక నీరసించి పోయాయని ఇకనైనా ప్రభుత్వం పనులు చేసిన వారికి సకాలంలో బిల్లులు చెల్లించి ప్రభుత్వం మీద నమ్మకం ఏర్పడే విధంగా ప్రయత్నం చేయాలని ఎవరు కూడా బిల్లులు రాలేదని ఆత్మ హత్యలు చేసుకోవద్దని ఒక సంవత్సర కాలంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ప్రతి ఒక్కరికి బిల్లులు చెల్లించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు షాజహాన్ భాష, నాగూర్ వలి బాలు, స్వామి, నవీన్, చౌదరి,శివప్రసాద్, మధుబాబు పాల్గొన్నారు.

## గుక్కెడు నీళ్ల కోసం టిడిపి ఆధ్వర్యంలో ధర్నా

శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ నగరపంచాయితీ పరిధిలోని తిమ్మాపురం, ఇస్లాపురం, వెంకటరెడ్డి పల్లి గ్రామాలకు నీళ్ళు రాకపోవడంతో బుధవారం ఇస్లాపురం క్లాస్ వద్ద టీడీపీ ఆధ్వర్యంలో గంటపాటు ఖాళీ బిందెలు తీసుకొని మహిళలు, ప్రజలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు గ్రామాలలో నీళ్లు అరకోరగా వస్తున్నాయని, ప్రతిరోజు నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నామని అనేక సార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోవడంతో రాస్తారోకో నిర్వహించామని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై రమేష్ బాబు ఆందోళనను విరమించాలని ప్రజలకు చెప్పడంతో మాకు నీళ్లు సమస్య పరిష్కారం చేసేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని ఎస్ఐకి ప్రజలు తెలపడంతో అక్కడకి నగర పంచాయతీ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ చేరుకొని రేపటిలోగా నీటి



సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడంతో రాస్తరోకో విరమింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రమేష్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు రియాజ్ భాషా 1, 3 వార్డు కౌన్సిలర్ లు గీతా హనుమంతు, గిరి, సిఐటియు నాయకులు మహబూబ్ బాషా, వజ్రం నాగప్ప, హమాలీ భాష, హనుమంతు, సత్యం , శ్రీరాములు, హరి, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలి

వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే వనమాడికొండబాబు పేర్కొన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్టీ కాకినాడ లీగల్ సెల్



సమావేశాన్ని నిర్వహించారు. కాకినాడ బార్సోసియేషన్ కార్యదర్శి చెక్క శ్రీనివాస్‌కు సన్మానం చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై టిడిపి ప్రభుత్వం పోరాటం చేయడం జరుగుతుందన్నారు. పంట నష్టపోయిన రైతులకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉందన్నారు. న్యాయవాదులు కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశానికి దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చిక్కల అబ్బులు, కే ప్రతాప్, చిక్కల అబ్బన్న, నాగబాబు, ప్రసాదం, షేక్ ప్రేమ్ నజీర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాడు ఉపాధ్యాయులపై తెలుగుదేశం పార్టీ ఆగ్రహం



ముసునూరు మండలం గుడిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం పాఠశాలలోని ఉపాధ్యాయుల పనితీరుపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో 21 మంది పదవ తరగతి విద్యాభ్యాసం చేయగా ఇందులో ఏడుగురు మాత్రమే పాస్ కావడంపై టిడిపి పార్టీ మండి పడింది. జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కొల్లి గంగారం నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గుడిపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో వాగ్వాదానికి దిగారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని హెచ్చరించారు. ఇకనైనా విద్యార్థులు ఎలా చదవుతున్నారో లేదు చూడాలని సలహా ఇచ్చారు.

## కమ్మపాలెంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

పుట్టపర్తి నియోజకవర్గం, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాలు మేరకు మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంను పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు టౌన్ కమ్మ పాలెంలో బుధవారం నిర్వహించారు. దాదాపు 62 కుటుంబాల ఇంటికి వెళ్లి వారి సమస్యల విచారించగా నీటి కొరత డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ కొరత , స్టోర్ బియ్యం సరిగా అందకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. ఈ 62 కుటుంబాల తరపున 80 మిస్డ్ కాల్ 9261292612 ఈ నెంబర్ కి ఇవ్వడం జరిగినది. ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే రాబోయే 2024 ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు గెలవాలి అదేవిధంగా మన పుట్టపర్తి నియోజకవర్గంలో డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ టీచర్ నాగేంద్రప్రసాద్, నాగరాజు, శ్రీనివాస చౌదరి , కుంచపు వెంకటేష్, గోరంట్ల వెంకటేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే

ఈనెల 12న ఇరగవరం నుంచి తణుకు వై జంక్షన్ వరకు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు తలపెట్టిన రైతు పోరుబాట పాదయాత్రను నిడదవోలు నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించేందుకు వస్తున్న చంద్రబాబుకు ప్రతి ఒక్కరు ఘనస్వాగతం పలకాలన్నారు.

## పోలీసుల ఏకపక్ష నిర్ణయం సరికాదు: భీమినేని

పోలీసుల ఏకపక్ష నిర్ణయం సరికాదని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చిట్టిబాబు నాయుడు అన్నారు. బుధవారం పాలసముద్రం మండలంలో టిడిపి కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసును నిరసిస్తూ స్థానిక ఎస్సై షేక్షావలికి అక్రమ కేసులు ఎత్తివేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. సంక్షేమ పథకాలు అందలేదని డిప్యూటీ సీఎంని ప్రశ్నించినందుకు ఇలా అక్రమ కేసులు సరైన పద్ధతి కాదన్నారు, అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అని ప్రశ్నించారు?? వెంటనే అక్రమ కేసులు తీసివేయాలన్నారు.



యూసీసీలో ఒక భాగంగా అస్సాం రాష్ట్రంలో బహుభార్యత్వాన్ని నిషేధిస్తాం. ఈ సమస్యపై ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకుంటాం. బలవంతంగా లేదా దూకుడుగా వ్యవహరించం. బహు భార్యత్వం నిషేధంతోపాటు బాల్య వివాహాలకు పాల్పడేవారిపై మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటాం - హిమంత బిశ్వశర్మ, అస్సాం సీఎం

# అమిత్ 'షాక్'!

### కర్ణాటకలో ఎన్నికల ప్రసంగం అనుచితం

### కోటా రద్దు ప్రకటనపై సుప్రీం అసంతృప్తి



ముస్లింలకు 4 శాతం కోటాను రద్దు చేయడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా బహిరంగ ప్రసంగాలు చేయడంపై సుప్రీంకోర్టు తన అసంతృప్తిని వ్యక్తం చేసింది. ముస్లింలకు 4 శాతం కోటాను రద్దు చేయడం సరైనది కాదని పేర్కొంది. న్యాయస్థానంలో ఉన్న అంశంపై బహిరంగ ప్రకటన చేయడాన్ని ప్రస్తావిస్తూ సబ్ జ్యూడీస్ అంశాలపై పవిత్రతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేసింది. జస్టిస్ కె.ఎం జోసెఫ్ నేతృత్వంలోని ధర్మాసనం కోటాను ఉపసంహరించుకోవడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారిస్తోంది. షా వ్యాఖ్యలను పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే తప్పుపట్టారు. అమిత్ షా ప్రకటన కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని పేర్కొనడంతో జస్టిస్ జోసెఫ్ పై వ్యాఖ్యలు చేశారు. 'విషయం సబ్ జ్యూడీస్ అయినప్పుడు, అలాంటి ప్రకటనలు ఎవరైనా ఎందుకు చేయాల్సి వచ్చిందో మేము తెలుసుకోవాలనుకుంటున్నా'మని బెంచ్‌లోని మరో న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న ప్రశ్నించారు. ఆ నిర్ణయం చెల్లుబాటవుతుందని సుప్రీం కోర్టు గుర్తించినప్పటికీ కోటాను రద్దు చేయడాన్ని సమర్థించుకునేందుకు షా ఎన్నికల సమావేశాల్లో బహిరంగ ప్రసంగాలు చేస్తున్నారని దవే ఆరోపించారు. 'ఇది నిజమైతే ఈ విషయం ఈ కోర్టు ముందు సబ్ జడ్జి అయినప్పుడు పబ్లిక్ కార్యకర్తలు అలాంటి ప్రకటనలు చేయకూడదు' అని జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది.
కర్ణాటక ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, షా ప్రకటనలను సందర్భోచితంగా చూడాల్సిన అవసరముందన్నారు. తాము (బీజేపీ ప్రభుత్వం) 4 శాతం రిజర్వేషన్లను ఉపసంహరించుకున్నామని షా గర్వంగా చెబుతున్నారని దవే అన్నారు.
ఎవరైనా తాము ప్రధానంగా మత ఆధారిత రిజర్వేషన్లకు వ్యతిరేకమని చెబితే, అది పూర్తిగా సమర్థనీయమని మెహతా అన్నారు. డేవ్ తన ఆరోపణలకు మద్దతుగా దరఖాస్తును తరలించవచ్చని మెహతా చెప్పారు.

## మిలిటెన్సీ కేసు నిందితుడి ఆస్తి జప్తు

జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉగ్రదాడి కేసులో నిందితుడి ఆస్తులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బుధవారం జప్తు చేసింది. చర్యలో భాగంగా దక్షిణ కశ్మీర్ జిల్లాలోని అవంతిపోరా ప్రాంతంలోని లేత్‌పోరా వద్ద ఆరు దుకాణాలను అటాచ్ చేశారు.

## పారిశుధ్య సిబ్బందికి స్మార్ట్‌వాచ్‌లు

కార్మికుల కదలికలు, హాజరు, పరిశుభ్రత కార్యకలాపాలను సూక్ష్మ స్థాయిలో పర్యవేక్షించడానికి జీపీఎస్ సౌకర్యాలతో 2,400 స్మార్ట్‌వాచ్‌లను పంపిణీ చేయాలని ఎంసీడీ యోచిస్తోంది. పారిశుధ్య సేవల సామర్థ్యాన్ని మెరుగుపరచాలని, స్మార్ట్‌వాచ్‌ల ద్వారా రూపొందించిన డేటాను ఉపయోగించాలని ఎంసీడీ భావిస్తోంది. సీఎం అరవింద్ కేజ్రీవాల్ నిర్దేశించిన విధంగా పారిశుధ్య సేవలను మెరుగుపరిచేందుకు ఎంసీడీ చేస్తున్న ప్రయత్నాల్లో ఈ ప్రాజెక్ట్ భాగం.

## రాజ్ భవన్ సమీప భవనంలో మంటలు

సెంట్రల్ కోల్‌కతాలోని పశ్చిమ బెంగాల్ రాజ్‌భవన్ సమీపంలో గల బహుళ అంతస్తుల భవనంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది, ఇది నగరంలో ప్రకంపనలు సృష్టించింది. తొమ్మిది అగ్నిమాపక యంత్రాలు మంటలు ఆర్పివేయడంతో పరిస్థితిని అంచనా వేయడానికి గవర్నర్ డాక్టర్ సివి ఆనంద బోస్ రంగంలోకి దిగారు.
ఇంకాబుధవారం మధ్యాహ్నానికి మంటలను ఆర్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

## గుజరాత్‌లో 42వేల ఇళ్లను ప్రారంభించనున్న మోదీ

శుక్రవారం గుజరాత్‌లో జరిగే 'అమృత్ ఆవాస్ ఉత్సవ్' కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 1,946 కోట్లతో నిర్మించిన 42,000 ఇళ్లను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. పీఎంఏవై (అర్బన్) కింద 7,113 ఇళ్లు, శంకుస్థాపన కింద 4,331 ఇళ్లు ఉన్నాయి. అదనంగా 232 తాలూకాలలోని 3,740 గ్రామాల్లో పీఎంఏవై (గ్రామీణ) కింద నిర్మించిన 12,000 గృహాలను కూడా ప్రారంభించనున్నారు.

## శ్రద్ధావాకర్ హత్యకేసులో.. ఆఫ్తాబ్‌పై నేరాభియోగాల నమోదు



దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కాల్‌సెంటర్ ఉద్యోగిని శ్రద్ధావాకర్ (27) హత్యకేసులో విచారణ కీలకదశకు చేరింది. ప్రియుడు ఆఫ్తాబ్ పూనావాలా (28) ఆమెను హత్య చేసిన అనంతరం రుజువులు మాయం చేశాడనే ఆరోపణలకు ప్రాథమిక సాక్ష్యాధారాలు లభించాయని ఢిల్లీ అదనపు సెషన్స్ జడ్జి మనీషా ఖురానా కక్కడ్ మంగళవారం నిర్ధారించారు. ప్రాసిక్యూషన్ గణనీయమైన సాక్ష్యాధారాలను సమర్పించినందున ఆఫ్తాబ్‌పై విచారణ ప్రారంభించవచ్చని కోర్టు తేల్చి చెప్పింది. ఈ మేరకు అతడిపై హత్య సాక్ష్యాధారాల చెరిపివేత నేరాభియోగాలను నమోదు చేశారు. దక్షిణ ఢిల్లీలోని మెహ్రౌలిలో శ్రద్ధ, ఆఫ్తాబ్ సహజీవనం చేసేవారు. నిరుడు మే 18న ఆఫ్తాబ్ ఆమెను గొంతు నులిమి చంపి, మృతదేహాన్ని ముక్కలుగా కోసి మూడు వారాలపాటు ఫ్రిజ్‌లో దాచాడని పోలీసుల అభియోగం. తరవాత ఆ అవయవ భాగాలను ఢిల్లీలోని వేర్వేరు ప్రాంతాల్లో పడేసినట్లు ఆరోపించారు. ఇందులో కొన్ని ఎముకలు, దవడ భాగం, కేశాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ప్రాసిక్యూషన్ కోర్టుకు తెలియజేసింది. ఆఫ్తాబ్‌కు ఉరిశిక్ష విధించాలని శ్రద్ధ తండ్రి వికాస్ వాకర్ ఈ సందర్భంగా కోర్టును కోరారు. తన కుమార్తె అవశేషాలను ఇస్తే అంత్యక్రియలు జరిపిస్తామని వేడుకున్నారు. ఆయన వినతిపై విచారణను ఇంకాస్త ముందుకు జరిపి, మే 22కు ఈ కేసును జడ్జి వాయిదా వేశారు.

## కీర్తిచక్ర, శౌర్యచక్ర అవార్డుల ప్రదానం

విధి నిర్వహణలో అద్వితీయమైన ధైర్య సాహసాలు ప్రదర్శించినందుగ్గాను సైనిక, పారా మిలటరీ, పోలీసు విభాగాల సిబ్బందికి భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్ అయిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మంగళవారం అవార్డులు ప్రదానం చేశారు. 8 కీర్తిచక్ర అవార్డులు (అయిదుగురికి మరణానంతరం), 29 శౌర్యచక్ర అవార్డులు (అయిదుగురికి మరణానంతరం) ఈ సందర్భంగా అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం జరిగినట్లు రక్షణ మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

## రెజ్లింగ్ చీఫ్‌కు రాజ్‌పుత్ మద్దతు

మహిళా రెజ్లర్ల నుంచి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు రాజ్‌పుత్ మహాసభ మద్దతు పలికింది. ఢిల్లీలో అగ్రశ్రేణి మహిళా మల్లయోధులు 16 రోజుల ధర్నాను క్షత్రియుడిని అవమానించేందుకే నిర్వహిస్తున్నారని రాజ్‌పుత్ మహాసభ పేర్కొంది. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు మద్దతుగా ముజఫర్‌నగర్, సహరన్‌పూర్‌ల్లో సోమ, మంగళవారాల్లో రాజ్‌పుత్ మహాసభ నిరసన ప్రదర్శనలు నిర్వహించింది. మహిళా రెజ్లర్‌ల నుంచి లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కొంటున్న బిజెపి పార్లమెంటేరియన్‌కు కుల సంఘీభావం ప్రకటించింది.

## నవీన్‌తో నితిష్ భేటీ!



బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో సమావేశమయ్యారు.
పొత్తుల గురించిగానీ, బిజెపిని ఎదుర్కోవటానికి వ్యూహం గురించి గానీ ఎటువంటి చర్చ జరగలేదని పేర్కొన్నారు. మంగళవారం వారిద్దరూ భువనేశ్వర్‌లో సమావేశమయ్యారు. సమావేశానికి ముందు, ఐక్యతను పెంపొందించడానికి పాట్నాలో ప్రతిపాదిత ప్రతిపక్ష ర్యాలీలో చేరాలని నవీన్‌ను నితీష్ ఆహ్వానిస్తారని ఊహాగానాలు వచ్చాయి. అయితే, ఒకటిన్నర గంటల సమావేశంలో పొత్తు గురించి ఎటువంటి చర్చ జరగలేదని ఇరువురు నేతలు ఖండించారు. పాత స్నేహితులమని, మాజీ సహచరులు కలుసుకున్నట్లుగానే కలిసుకుంటామని వారిద్దరూ ప్రకటించారు. వీరిద్దరూ నవీన్ నివాస్‌లో భోజనం చేశారు. బిహార్ నుంచి వచ్చే పర్యాటకుల కోసం పూరీలో గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం భూమిపై చర్చ సాగిందని నవీన్ మీడియాకు తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో పనిచేసినప్పటి నుంచి మేం పాత స్నేహితులు, సహచరులమని, ఈ రోజు పొత్తుపై చర్చ జరగలేదని నవీన్ అన్నారు.

## పోక్సో కేసులో ఢిల్లీ పోలీసులకు మహిళా కమిషన్ నోటీసులు

ఢిల్లీ పోలీసులకు ఆ రాష్ట్ర మహిళా కమిషన్ బుధవారం సమన్లు జారీ చేసింది. పోక్సో కేసులో బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయడంలో విఫలమైనందుకు ఢిల్లీ పోలీసులకు ఢిల్లీ మహిళా కమిషన్ (డీసీడబ్ల్యు) చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ సమన్లు జారీ చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత కొన్ని రోజులుగా రెజ్లర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మైనర్లు సహా మహిళా రెజ్లర్‌లను లైంగికంగా వేధించినట్లు సింగ్‌పై ఆరోపణలున్నాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రస్తుతం ప్రపంచం కీలక మలుపులో ఉంది. మాపై పాశ్చాత్య దేశాలు యుద్ధం చేస్తున్నాయి. పాశ్చాత్య దేశాల నుంచి ముప్పును ఎదుర్కొనేందుకే ఉక్రెయిన్‌పై సైనిక చర్య చేపట్టాల్సి వచ్చింది. ఈ యుద్ధంలో రష్యా తప్పకుండా విజయం సాధిస్తుంది. - వ్లాదిమిర్ పుతిన్



# బఖ్ముట్ నుంచి రష్యా పరారీ!

వాగ్నర్ చీఫ్ వెల్లడి

రష్యన్ సైన్యంపై తగ్గని వాడివేడి ఆరోపణలు

రష్యన్ దళాలు బఖ్ముట్ సమీపంలో స్థానాలను విడిచిపెట్టాయని వాగ్నెర్ బాస్ యెవ్జెనీ ప్రిగోజిన్ చెప్పారు. యెవ్జెనీ ప్రిగోజిన్ రష్యన్ డిఫెన్స్ చీఫ్‌లపై మరో ఘాటైన దాడిని ప్రారంభించాడు. సైనికులకు 'క్రిమినల్' ఆదేశాలు ఇస్తున్నారని చెప్పారు. రష్యా వాగ్నెర్ గ్రూప్ చీఫ్. మాస్కో సైనిక నాయకత్వానికి వ్యతిరేకంగా తన తాజా దాడిలో తూర్పు ఉక్రెయిన్‌లోని బఖ్ముట్ సమీపంలో ఉన్న స్థానాల నుంచి రష్యన్ మిలిటరీ యూనిట్ పారిపోయిందని ఆరోపించారు. మంగళవారం రక్షణ మంత్రిత్వ శాఖ యూనిట్లలో ఒకటి విడిచిపెట్టి పారిపోయిందని వెల్లడించారు. తమకు అవసరమైన మందుగుండు సామగ్రి అందించకపోతే మే 10 (బుధవారం)న తన యోధులతో బఖ్ముట్ నుంచి వైదొలగుతామని గతంలోనే హెచ్చరించారు. రష్యా వాగ్నర్ ఫోర్స్ బఖ్ముట్ ఉపసంహరణకు ఎలాంటి



సంకేతం లేదని ఉక్రెయిన్ పేర్కొంది. మంగళవారం విడుదల చేసిన వీడియోలో రష్యన్ ఆర్మీ కమాండర్ల మూర?త్వం కారణంగా దళాలు పారిపోతున్నాయని ప్రిగోజిన్ అన్నారు. రష్యన్ సైనికులకు పై నుంచి వచ్చే ఆదేశాలు నేరపూరితమైనవని ఆయన ఆరోపించారు. రష్యన్ పారాట్రూపర్లు బఖ్ముట్‌లో రష్యన్ దళాలకు సాయం అందించారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అయితే సైనికులు తమ పోస్టులను విడిచిపెట్టారని ప్రిగోజిన్ ఆరోపణ గురించి ప్రస్తావించలేదు. యుద్ధానికి ముందు సుమారు 70,000 మంది జనాభా ఉన్న తూర్పు ఉక్రెయిన్ కోసం మాస్కో పోరాటానికి వాగ్నెర్ నాయకత్వం వహించారు.

అయితే ఇటీవలి వారాల్లో, అంతర్గత విభేదాలు తీవ్రమయ్యాయి. తన సమూహానికి తగినంత ఆయుధాలు పంపడంలో విఫలమైనందుకు రష్యాను ప్రిగోజిన్ పదేపదే నిందించారు. ప్రతిపక్షం వేలాది మంది సైనికులను కోల్పోయింది. అయితే, రష్యా సైనిక నాయకులపై కోపం ఉన్నప్పటికీ ప్రిగోజిన్ ఎప్పుడూ వ్లాదిమిర్ పుతిన్‌ను నేరుగా విమర్శించలేదు.

## పోలండ్‌లో రష్యా రాయబారికి ఉక్రెయిన్ల నిరసన

రెండో ప్రపంచయుద్ధంలో నాజీలపై విజయానికి చిహ్నంగా యేటా మే 9న విజయోత్సవం రష్యా నిర్వహించడం పరిపాటి. ఈ నేపథ్యంలో పోలండ్‌లోని రష్యా రాయబారికి మంగళవారం తీవ్ర ఆటంకం ఎదురైంది. పోలండ్‌లోని రష్యా రాయబారి సెర్గీ ఆండ్రీవ్ మంగళవారం నాజీయిజంపై విజయం సాధించిన 78వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వార్సాలోని సోవియట్ సైనికుల యుద్ధ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచేందుకు చేసిన ప్రయత్నాన్ని జర్నలిస్టులు, ఉక్రెయిన్ అభిమానులు అడ్డుకున్నారు. గతేడాది ఆయన సైట్‌ను సందర్శించినప్పుడు కార్యకర్తలు ఆయనపై ఎర్ర పెయింట్ వేశారు. పెద్దసంఖ్యలో ప్రజలు ప్రవేశద్వారం వద్ద ఒక ఆర్ట్ ఇన్‌స్టాలేషన్‌ను కూడా ఆవిష్కరించారు. ఇందులో వందలాది ఉక్రెయిన్ జెండాలు, రష్యన్ దండయాత్ర సమయంలో హతులైన ఉక్రెయిన్ల కోసం స్మారక శిలువలున్నాయి. వివిధ ఉక్రెయిన్ నగరాల్లో రష్యన్ షెల్లింగ్ ద్వారా నాశనమైన నివాస భవనాలకు చెందిన నమూనాలున్నాయి. పెద్దసంఖ్యలో ప్రజలు నిరసనలు వ్యక్తంచేస్తుండడంతో సెర్గీ ఆండ్రీవ్ ప్రవేశద్వారం వద్దనే పుష్పగుచ్ఛం ఉంచాల్సి వచ్చింది. రాయబారి సెర్గీ ఆండ్రీవ్ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచడానికి ప్రయత్నించారు. కానీ ఉక్రేనియన్ అనుకూల కార్యకర్తలు ఎదుర్కొన్నారు మరియు చివరికి సైట్ ప్రవేశద్వారం వద్ద పుష్పాలు వేయవలసి వచ్చింది.

## 'రుణపరిమితి'పై రిపబ్లికన్లతో బైడెన్ భేటీ



మెక్‌కార్తీ: జో బిడెన్‌తో సమావేశంలో రుణ పరిమితిపై ఎటువంటి కదలిక లేదు

దేశానికి ఎదురుకాబోతున్న డిఫాల్ట్‌ను నివారించే లక్ష్యంతో రిపబ్లికన్ నేతలతో మంగళవారం వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమావేశమయ్యారు. వైట్‌హౌస్‌లోని ఓవల్ కార్యాలయంలో జరిగిన ఈ చర్చల్లో హౌస్ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ, సెనేట్ మైనారిటీ లీడర్ మిచ్ మెక్‌కానెల్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. యుఎస్ రుణపరిమితి పెంచడం, డిఫాల్ట్‌ను నివారించడంపై తొలిసారి జరిగిన ఈ సమావేశం ఎటువంటి ఫలితాన్ని రాబట్టలేదు.

## లైంగిక వేధింపులు నిజమే: ట్రంప్‌పై జ్యూరీ నిర్ధారణ

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లైంగిక వేధింపులను జ్యూరీ నిర్ధారించింది. 1990ల్లో రచయిత్రి ఇ. జీన్ కారోల్‌ను ట్రంప్ లైంగికంగా వేధించారు. ఆపై ఆమెను అబద్ధాలకోరుగా ముద్రవేసి పరువు తీశారు. 2024లో తిరిగి ఎన్నికవ్వాలని కోరుతున్న అమెరికా మాజీ అధ్యక్షుడిని చట్టపరమైన దెబ్బకొట్టాలని యునైటెడ్ స్టేట్స్ జ్యూరీ నిర్ణయించింది. ఏడు రోజుల సివిల్ విచారణ తర్వాత న్యాయమూర్తులు చర్చించడం ప్రారంభించిన కొద్ది గంటల అనంతరం మంగళవారం మధ్యాహ్నం మాన్‌హట్టన్ ఫెడరల్ కోర్టులో తీర్పు వెలువడింది. న్యూయార్క్ అత్యాచారం, పరువు నష్టం విచారణలో సాక్ష్యం చెప్పేందుకు ట్రంప్ నిరాకరించారు.

ట్రంప్‌పై అత్యాచారం ఆరోపణలపై అమెరికా జ్యూరీ తుది వాదనలు విన్నది. 1990వ దశకం మధ్యలో న్యూయార్క్‌లోని డిపార్ట్‌మెంట్ స్టోర్‌లో తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, 2019 నాటి జ్ఞాపకాలలో చెప్పబడిన ఆమె కథను - "కాన్ జాబ్" అని కొట్టిపారేశారు. తొమ్మిది మంది సభ్యులతో కూడిన జ్యూరీ మంగళవారం నాడు మాజీ



అధ్యక్షుడు కారోల్‌పై అత్యాచారం చేయలేదని నిర్ధారించారు. అయితే లైంగిక వేధింపులు, పరువునష్టానికి బాధ్యుడని కనుగొన్నారు. న్యాయమూర్తులు ఎల్లే మ్యాగజైన్ మాజీ కాలమిస్ట్‌కు సుమారు 5 మిలియన్ డాలర్ల పరిహారం, శిక్షాత్మక నష్టపరిహారాన్ని అందించారు. ఇది సివిల్ కేసు అయినందున, ట్రంప్ ఎలాంటి క్రిమినల్ పరిణామాలను ఎదుర్కోలేదు. మాజీ అధ్యక్షుడు అప్పీల్ చేస్తారని అతని ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ మంగళవారం తెలిపారు. అంటే, తీర్పును కోర్టులో సవాలు చేస్తున్నంత కాలం అతను పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదు.

## మయన్మార్‌లో హింసపట్ల ఆసియాన్ ఆందోళన



మయన్మార్‌లో కొనసాగుతున్న హింసపై ఆగ్నేయాసియా నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. మిలిటరీ పాలనలో ఉన్న మయన్మార్‌లో శత్రుత్వాలకు ముగింపు పలకాలని, చర్చలు, మానవతా సహాయాన్ని అనుమతించాలని ఆసియాన్ నాయకులు బుధవారం పిలుపునిచ్చారు. మిలిటరీ పాలనలో ఉన్న మయన్మార్‌లో శత్రుత్వాలకు ముగింపు పలకాలని ఆగ్నేయాసియా దేశాల సంఘం (ఆసియాన్) నాయకులు బుధవారం పిలుపునిచ్చారు. అన్ని రకాల హింసను తక్షణమే నిలిపివేయాలని, మానవతా సహాయం, సమగ్ర జాతీయ సంభాషణలను సురక్షితంగా సకాలంలో అందించడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నించాలని ఆసియాన్ పిలుపునిచ్చింది.

## ఇమ్రాన్ అరెస్టు చట్టబద్ధమే: న్యాయస్థానం



పాకిస్తాన్ మాజీ ప్రధాని, పిటిఐ చీఫ్ ఇమ్రాన్‌ఖాన్‌ను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఆయన అరెస్టును న్యాయస్థానం సమర్థించింది. దేశవ్యాప్తంగగా నిరసనలు తెలియజేసేందుకు పిటిఐ సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇమ్రాన్ అరెస్టు పూర్తిగా చట్టబద్ధమేనదేనని న్యాయస్థానం స్పష్టంచేసింది. ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టుతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అవినీతి ఆరోపణలను ఎదుర్కొనేందుకు ఖాన్ కోర్టుకు హాజరుకావడంతో మంగళవారం అరెస్టు, నెలల తరబడి రాజకీయ సంక్షోభంలో తాజా ట్విస్ట్‌గా భావించవచ్చు. ఆయన్ని అరెస్టు చేసేందుకు గతంలో చేసిన యత్నాలు ఫలించకపోతా కరాచీలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. అవినీతి నిరోధక సంస్థ అనుసరించిన కేసులో ఖాన్‌ను అరెస్టు చేసినట్లు అంతర్గత మంత్రి రాణా సనావుల్లా ఖాన్ ధ్రువీకరించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# యువత

ఫ్యాషన్ రంగంలో ప్రవేశించాలనుకునే యువతకు ఆసక్తి, దూరదృష్టి ఎంతో ప్రధానం. ప్రస్తుతం ఫ్యాషన్ కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగావకాశాలకు ఎలాంటి ఢోకా లేదు.



హెల్ప్ డెస్క్

## యువత మెచ్చే బ్యాక్‌ప్యాక్

కాలేజ్ కుర్రాడికైనా, కార్యాలయానికెళ్లే యువోద్యోగికైనా.. ఈరోజుల్లో బ్యాక్‌ప్యాక్ లేకుండా పని ముందుకెళ్లదు. వాళ్లని ఆకట్టుకునేలా రకరకాల డిజైన్లు, పరిమాణాల్లో అందుబాటులోనూ ఉన్నాయి. వీటన్నింటికన్నా భిన్నంగా, టెక్నాలజీని జత చేర్చి B-PIX4 Backpack అనే సరికొత్త బ్యాక్‌ప్యాక్‌ని మార్కెట్లోకి తీసుకొచ్చింది BIOSLED కంపెనీ. దీని ప్రత్యేకత ఏంటంటే.. బ్యాక్‌ప్యాక్ వెనకాల భాగంలో ఎల్‌సీడీ, ఓఎల్ఈడీ తెర ఉంటుంది. 96 x 128 పరిమాణపు తెరలో ఫొటోలు, వీడియోలు, జిఫ్ ఫైల్స్, క్యూఆర్ కోడ్‌లు అన్నీ ప్లే అవుతాయి. చీకట్లో ఎల్ఈడీ ల్యాంప్‌లా కూడా పని చేస్తుంది. స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా దీన్ని నియంత్రించవచ్చు. కొత్తదనం కోరుకునే యువత మెచ్చేలా ఉండే ఈ బ్యాక్‌ప్యాక్ ధర రూ.3,999.

## టీషర్టు.. లుక్ అదిరేట్టు...!

నేటి యువత ఫ్యాషన్‌కి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో చెప్పనవసరం లేదు. స్టైలిష్‌గా ఉండే డ్రెస్సింగ్‌లో టీషర్ట్స్ ముందు వరుసలో ఉంటాయి. కుర్రతనానికి చిరునామాలా ఉండే టీషర్టు ఈరోజుల్లో వేయని యువత అరుదే. అయితే ఈ ఔట్‌ఫిట్‌లో మూడు రకాలు ప్రతి ఒక్కరి వార్డ్‌రోబ్‌లో ఉండాలంటున్నారు ఫ్యాషన్ డిజైనర్స్. అవి ఏంటంటే..

క్లాసిక్: దీన్నే బేసిక్ టీషర్టు అంటారు. శరీరాకృతి బాగున్న ప్రతి కుర్రాడికి ఇది నప్పుతుంది. కాలేజీ విద్యార్థులు, యువోద్యోగులు.. రౌండ్ నెక్ టీషర్టులు వేస్తే బాగుంటారు. నడి వయస్కులైతే కుర్రతనం కనిపించేలా చేస్తాయి. ఇందులో స్కిన్ టైట్, వదులువి, ఓవర్‌సైజ్డ్ అని మూడు రకాలుంటాయి. ఇంట్లో ఉన్నప్పుడు రోజువారీ వాడకానికి బాగుంటాయి. హెన్లీ: ఇది నెక్ టీషర్టులా కాకుండా వదులు, బిగుతు చేసుకోవడానికి రెండు, మూడు గుండీలు ఉంటాయి. కాలర్ ఉండదు. వీ ఆకారంలో ఉండటంతో చూడటానికి స్టైలిష్ కనిపిస్తుంటాయి. పార్టీలు, క్రీడా సందర్భాలకు చక్కగా సరిపోతాయి. జీన్స్‌కి జతగా ఈ స్లీవ్డ్ టీషర్టులు ధరిస్తే మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాం.పోలో: ఫార్మల్‌గా కనిపించాలనుకునే వాళ్లకి ఇది సరైన ఎంపిక. మరీ వదులుగా, బిగుతుగా ఉండకుండా పరిమాణం సరిపోయినప్పుడే ఈ టీషర్టులో హుందాగా కనిపిస్తారు. కాలర్‌ని పైకి అంటే స్పోర్టీగా కనిపించొచ్చు. ట్రౌజర్, జీన్స్‌కి జతగా వేసి, టక్ చేస్తే మరింత స్టైలిష్‌గా ఉంటారు.




# చదువు

ఐఐఎఫ్‌టీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్
https://www.iift.ac.in/iift/index.php



## ఊహలను డిజైన్ చేస్తూ రాణిద్దాం..

ప్రపంచవ్యాప్తంగా మేటి డిజైనర్లకు అవకాశాలు పెరుగుతు న్నాయి. సృజన, ఊహలకు రూపమివ్వగలిగే నైపుణ్యం ఉన్నవారు ఈ విభాగంలో రాణించవచ్చు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (అహ్మదాబాద్) ఏర్పాటైంది. డిజైన్ కోర్సుల్లో చేరే అవకాశం ఇంటర్మీడియట్ తర్వాత వస్తుంది. బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ (బీడిజ్) కోర్సులను నాలుగేళ్ల వ్యవధితో అందిస్తున్నారు. నిడ్-అహ్మదాబాద్ క్యాంపస్‌లో.. యానిమేషన్ ఫిల్మ్ డిజైన్, సిరామిక్ అండ్ గ్లాస్ డిజైన్, ఎగ్జిబిషన్ డిజైన్, ఫిల్మ్ అండ్ వీడియో కమ్యూనికేషన్, ఫర్నిచర్ అండ్ ఇంటీరియర్ డిజైన్, గ్రాఫిక్ డిజైన్, ప్రొడక్ట్ డిజైన్, టెక్స్‌టైల్ డిజైన్ స్పెషలైజేషన్లు ఎంచుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్, హరియాణా, మధ్యప్రదేశ్, అసోం క్యాంపస్‌ల్లో ఇండస్ట్రియల్, కమ్యూనికేషన్ డిజైన్, టెక్స్‌టైల్ అండ్ అపారెల్ డిజైన్ కోర్సులు అందిస్తున్నారు. ఏపీలో నిడ్ క్యాంపస్ విజయవాడలో ఏర్పాటైంది.

సమాచారం

## డిప్లొమా ఇన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ప్రవేశానికి దరఖాస్తులు

న్యూదిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టీ) 2023-24 విద్యా సంవత్సరానికి డిప్లొమా ఇన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ప్రోగ్రాం (ఆన్‌లైన్)లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

కాల వ్యవధి: జులై 2023-మే 2024

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 55% మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు 50% మార్కులు).

వయసు: గరిష్ఠ పరిమితి లేదు.

ప్రవేశ ప్రక్రియ: అర్హత, పని అనుభవం తదితరాల ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.2000.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-05-2023.

ఫలితాల విడుదల: జూన్ 2023 మొదటి వారం. తరగతుల ప్రారంభం: 08-07-2023.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం



పొలిటికల్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న గేమ్ చేంజర్ సినిమాలో రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. చరణ్‌కు జోడీగా కియారా అద్వాణీ, అంజలీలు నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టైటిల్ గ్లింప్స్, చరణ్ పోస్టర్‌లు మెగా అభిమానులను తెగ ఆకట్టుకున్నాయి.



**10**

గోపిచంద్ పుష్కరకాలం తర్వాత ఖాకీ చొక్కా వేస్తున్నాడట. తన తదుపరి సినిమాను పోలీస్ క్యారెక్టర్ చేస్తున్నాడని టాక్.



### 'సిటాడెల్'.. దానికి రీమేక్ కాదు.. సమంత క్లారిటీ

సమంత ప్రస్తుతం సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటిస్తోన్న విషయం తెలిసిందే. అయితే ప్రియాంక, రిచర్డ్ మ్యాడెన్ నటించిన ఇదే హాలీవుడ్ సిరీస్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అమెజాన్ ప్రైమ్‌లో ఎపిసోడ్‌ల వారీగా స్ట్రీమింగ్ అవుతోంది. దీంతో చాలా మంది ఇదే వెబ్‌సిరీస్‌ను సమంత తీయడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. 'ఇప్పటికే ప్రియాంక చోప్రా నటించిన సిటాడెల్ తెలుగులోనూ విడుదలైంది. అందరూ చూశారు కదా.. మళ్లీ మీరు దాన్ని రీమేక్ చేయడం ఎందుకు?' అని ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన సామ్ ఇది రీమేక్ కాదని చెప్పింది. దీనికి మరో యూజర్ కామెంట్ చేస్తూ.. 'సిటాడెల్ అన్ని దేశ భాషల్లోనూ తెరకెక్కుతోంది. ఇండియన్ వెర్షన్‌లో సమంత, వరుణ్ ధావన్ నటిస్తున్నారు. ప్రాంతానికి తగినట్లుగా సిరీస్‌లో మార్పులు చేస్తున్నారు' అని రాశారు. ఇక ఈ కామెంట్‌ను ఆమె లైక్ చేసింది.



### పది భాగాలుగా 'మహాభారతం'..: రాజమౌళి

ఒకవేళ తాను మహాభారతం తీయాల్సి వస్తే, పది భాగాలుగా అంతకన్నా ఎక్కువే అవ్వవచ్చని రాజమౌళి అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజమౌళిని ఓ వ్యక్తి ప్రశ్నిస్తూ "గతంలో మీరు 'మహాభారతం' తీస్తానని అన్నారు. అద్భుతమైన ఆ దృశ్య కావ్యం టెలివిజన్‌లో 266 ఎపిసోడ్స్‌గా ప్రసారమైంది. మీరు తీయాలనుకుంటే ఎన్ని భాగాలుగా తీస్తారు' అని ప్రశ్నించారు. ఇందుకు రాజమౌళి సమాధానం ఇస్తూ 'నాకు కూడా తెలియదండీ. ఇది చాలా కష్టమైన ప్రశ్న ఒకవేళ 'మహా భారతం' తీయాలంటే భారతదేశంలో అందుబాటులో ఉన్న అన్ని వెర్షన్స్ చదవాలంటేనే ఏడాదిపైనే పట్టవచ్చు. అప్పటికి ఒక్క అక్షరం కూడా పేపర్‌పై పెట్టలేకపోవచ్చు. 'మహాభారతం' తీస్తే పది భాగాలు తీయాల్సి వస్తుందేమోనని నేను ఊహిస్తున్నా. అయితే, ఎన్ని భాగాలు అవుతుందో కచ్చితంగా చెప్పలేను" అని అన్నారు.

## క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.

# ఐపీఎల్ 2023లో నోహిట్

## గత ఐదు మ్యాచ్‌ల్లోనూ సింగిల్ డిజిట్‌కే రోహిత్ ఔట్



ఐపీఎల్ 2023లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మ మళ్లీ ఫెయిలయ్యాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా మంగళవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో 8 బంతులు ఆడిన రోహిత్ శర్మ కేవలం 7 పరుగులే చేసి ఔటయ్యాడు. ఇన్నింగ్స్ 5వ ఓవర్ వేసిన వానిందు హసరంగ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా హిట్‌మ్యాన్ వెనుదిరిగాడు. పీఎల్ 2023 సీజన్‌లో 11 మ్యాచ్‌లాడిన రోహిత్ శర్మ.. చివరిగా ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ సింగిల్ డిజిట్ స్కోరుకే ఔటైపోయాడు. వరుసగా మ్యాచ్‌లు చూసుకుంటే 2 పరుగులు (8 బంతుల్లో), 3 (5), 0 (3), 0 (3), 7 (8). 2008 నుంచి ఐపీఎల్ జరుగుతుండగా.. ఇలా వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో రోహిత్ శర్మ సింగిల్ డిజిట్ స్కోరుకే ఔటైపోవడం ఇదే తొలిసారి. 2017లోనూ రోహిత్ శర్మ ఇలానే వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో సింగిల్ డిజిట్ స్కోరుకి ఔటైపోయాడు. ఆ తర్వాత హిట్‌మ్యాన్ పేలవ ప్రదర్శన ఇదే. వాస్తవానికి ఇటీవల చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఓపెనర్‌గా కాకుండా మూడో స్థానంలో బ్యాటింగ్‌కి వెళ్లాడు. కానీ.. 3 బంతులాడి డకౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో ఈరోజు బెంగళూరుతో మ్యాచ్‌లో మళ్లీ ఓపెనర్‌గా వచ్చాడు. కానీ.. సొంతగడ్డపై కూడా అతనికి లక్ కలిసిరాలేదు.



### క్వార్టర్ ఫైనల్లో దీపక్, నిశాంత్‌దేవ్

ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు దీపక్ బోరియా(51కి.), నిశాంత్ దేవ్(71కి.) ప్రత్యర్థులను చిత్తుచేసి క్వార్టర్‌ఫైనల్లో ప్రవేశించారు. ఏకపక్షంగా సాగిన ప్రికార్టర్స్‌లో దీపక్.. జియామొను (చైనా)5-0తో చిత్తుగా ఓడించాడు. దీపక్ మరోసారి తన సత్తా చాటుతూ తిరుగులేని విజయం అందుకున్నాడు. తొలి రౌండ్‌లో ఇరువురూ సమఉజ్జీలుగా పోరాడినా, తరువాతి ఆరు నిమిషాలలో దీపక్‌దే పైచేయిగా సాగింది. దీపక్ 5-0తో విజేతగా నిలిచాడు. మరో పోరులో నిశాంత్ పిడిగుద్దులకు పాలస్తీనా బాక్సర్ సొమ్మసిల్లడంతో రెఫరీ పోటీని నిలిపివేసి నిశాంత్‌ను విజేతగా ప్రకటించాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

కోల్‌కతా X రాజస్థాన్
కోల్‌కతా - రా.7.30